18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 10 అక్టోబర్ 2024 | పేజీలు 14

పెన్నహోబిలంలో విద్యాలక్ష్మి రూపంలో

# కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దిగువన వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆశ్వయుజ శుద్ధ సప్తమి ఏడో రోజు బుధవారం ఉద్భవలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మి రూపంలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే ఉద్భవలక్ష్మి అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి అమ్మవారిని విద్యాలక్ష్మి అలంకారంలో కొలువు దీర్చారు . అనంతరం

మిగతా 2లో

## ఆ సీఐ యే తెర వెనుక హీరో

- రాచానపల్లి సర్వేనెంబర్ 216/2 లో ప్లాట్లతో పాటు పాపాలూ పోగేశారు..
- దొంగ పత్రాలను సృష్టించి... హక్కుదారులను బయటకు ఈడ్చి..

పరస్పర అవగాహనతో 60 సెంట్లలో పాగా..

సీఐ అధికార దుర్వినియోగానికి.. మధు రాజకీయ పలుకుబడి అండ..

ఒరిజినల్ పత్రాలతో న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు...

సుద్దపూస మధుకు అండగా నిలిచిన ఆ ప్రజా ప్రతినిధికీ వెళ్లిన వాటాలు..



# మధు కబ్జా చిత్రం..

మరో కథనంలో బ్లాక్ బస్టర్ న్యూస్

**అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ :** దొంగ పత్రాలు సృష్టించడంలో సిద్ధహస్తుడైన ఈ అపరబ్రహ్మ ఆ తర్వాత జరిగే బెదిరింపు పర్వానికి అప్పటికే జిల్లాలో వివాదాస్పదంగా ఉన్న ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను ఎంచుకున్నాడు. ఇక అడ్డేముంది.. సిఐ అధికార దుర్వినియోగానికి.. మధు రాజకీయ పలుకుబడి తోడు కావడంతో చెలరేగిన ఈ ఇద్దరూ సర్వేనెంబర్ 216/2 లో ప్లాట్‌లతో పాటు పాపాలనూ పోగేశారని బాధితులు వాపోతున్నారు. ముందు ఉన్న 25 సెంట్లలో తన ఫామ్ హౌస్ కట్టుకున్న మధు. తనకు అన్ని విధాలుగా సహకరిస్తూ..

మిగతా 4లో

రియల్ దందాలో సుద్ధపూసని నేనని కలరింగ్ ఇచ్చే మాయల్ మధు రాచానపల్లి సర్వేనెంబర్ 216/2 లో నిర్మించిన 'మధు కబ్జా' చిత్రంలో ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ యే తెర వెనుక హీరో అని బాధితులు బాహాటంగానే చెబుతున్నారు. అశ్వర్థ నారాయణకు చెందిన శ్రీ సాయి దేవ ఎస్టేట్స్ లేఅవుట్ లో ప్లాట్లను కబ్జా చేసిన మధు తన మాస్టర్ మైండ్‌తో గేమ్ షురూ చేశాడు.

సూక్ష్మసేద్య పరికరాల కోసం

# రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- రైతులు సందేహాల నివృత్తి కోసం మండలాల మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్స్ ను సంప్రదించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలో సూక్ష్మసేద్య పరికరాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు లోని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ పథకం (ఎ.పి.యం.ఐ.పి.)ను జిల్లాలో అమలు చేయడం జరుగుతోందని, జిల్లాకు 37,500 హెక్టార్లను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 36,858 మంది రైతులు 52597.85 హెక్టార్లకు సూక్ష్మసేద్య పరికరాల మంజూరుకోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు సూక్ష్మసేద్య పరికరాల మంజూరుకోసం 1,021 మంది రైతులు 1,228.52 హెక్టార్ల

మిగతా 3లో





# సరస్వతీ నమస్తుభ్యం..

మూలా నక్షత్రం రోజున భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు..

చదువుల తల్లి సరస్వతి రూపంలో భక్తులకు సాక్షాత్కారం...

నయన మనోహర అలంకరణలో సత్య చౌడేశ్వరి దేవి

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తజనం..

03

అంజన్న ఆలయంలో

# ముగిసిన ఇన్‌చార్జ్ పాలన

సూర్య ఎఫెక్ట్




**విధులకు హాజరైన ఏఈఓ వెంకటేశులు**

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలోనే ప్రముఖ ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఇంచార్జ్ పాలన ముగిసింది. ఈ ఆలయంలో ఒక సంవత్సరం నుంచి ఇంచార్జ్ పాలన నడుస్తుందని, గ్రూప్ టెంపుల్ కు ఈవోగా ఉన్నటువంటి మల్లికార్జున గతంలోనే రాజకీయ నాయకుల అండదండలతోడిసి క్యాడర్ గల ఆంజనేయస్వామి ఆలయంలో అడిషనల్ చార్జ్ ఏఈఓ గా పనిచేస్తున్నాడని, ఇతర దేవాలయాల నుంచి ఇక్కడకు ఏఈఓ లను బదిలీ చేసినట్లు దేవాదాయ శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వెలువడిన అక్కడి ఏఈఓ లను ఇక్కడికి రాకుండా చేస్తున్నట్లు,






కొత్తగా విధులకు హాజరైన ఏఈఓ వెంకటేశులు

అంతేకాకుండా ఇతనిపై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నట్లు ఈ నెల 7వ తేదీన నేటి దినపత్రిక ' సూర్య 'లో కథనం ప్రచురితమైంది. దాంతో గత నెల 24వ తేదీన ఇక్కడ బాధ్యతలు స్వీకరించి సెలవు పై వెళ్లిన మహానంది ఈవో గా ఉండి ఇక్కడకు బదిలీ అయిన వెంకటేశులు బుధవారం ఆలయంలో ఏఈఓ గా విధులకు హాజరయ్యారు. ఇక్కడ ఉన్నటువంటి మల్లికార్జున తన అవినీతిపై కథనం వచ్చినందుకు ఇకనుంచి ఈ దేవాలయానికి రాను అని తనకున్నటువంటి బాధ్యతలు, తాళాలను సమర్పించినట్లు ఈవో వాణి తెలిపారు. ఇకనుంచి ఈ ఆలయంలో రెగ్యులర్ ఏఈఓ గా వెంకటేశులు ఉంటున్నట్లు ఈవో తెలిపారు.

లింగ నిర్ధారణ చేస్తే

# కఠిన చర్యలు తప్పవు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయం నందు గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పైన గ్రామస్థాయి ఆర్గనైజేషన్స్(వివో మీటింగ్స్)మరియు గ్రామ స్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు మరియ సూపర్వైజర్లు ద్వారా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్ అవగాహన కల్పించాలని ఆదేశించారు,ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు ,గర్భిణీ స్త్రీలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసిపి ఎన్‌డిటి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ను సీజ్ చేయడం

మిగతా 02



## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అనంతపురం జిల్లా శాఖ 2024 –2025 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ టి.మురళి కృష్ణ, కార్యదర్శిగా డాక్టర్ సి.నిరంజన్ రెడ్డి, ట్రెజరర్ గా డాక్టర్ జి.వి.సుప్రజా చౌదరి, వైస్ ప్రెసిడెంట్లుగా డాక్టర్ పి.ప్రసూన, డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ ల్ .అభిషేక్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రవి శ్రీనివాస్, డాక్టర్ భాను కిరణ్, డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి ఎన్నికయ్యారు ఈ నూతన కార్యవర్గం ఒక సంవత్సరం పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అనంతపురం జిల్లా శాఖకు తమ సేవలను అందిస్తుంది. ఈ ఎన్నికల అధికారులుగా డాక్టర్ కె.కొండయ్య, డాక్టర్ జె.శ్రీనాథ్ వ్యవహరించారు

## అంగన్వాడి కేంద్రంలో సరస్వతి పూజ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రంలో బుధవారం సరస్వతీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. దసరా ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి చేరుకున్న చిన్నారులకు సరస్వతి పూజ నిర్వహించి అక్షరాలను దిద్ది వారికి ఓ నామాల ప్రాముఖ్యతను అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ వివరించారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో రాణించాలని దీవిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. శరవన్నవరాత్రులలో భాగంగా సరస్వతి పూజచేసి అక్షరాలను దిద్దడం ఆనవాయితీగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఉప సర్పంచ్‌లకు వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం నందు ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఉప సర్పంచ్లు మరియు ఇద్దరు వార్డు మెంబర్లకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శిక్షణ నిర్వహించడం అయినది శిక్షణ నందు తాగునీటి సమస్య సాధారణ పరిపాలన గురించి పారిశుద్ధ్యం గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో దాసనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బలరాం రావు, పంచాయతీ కార్యదర్శులు రాజు, సోమనాథ్, వెంకటరమణ, వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న నిత్య సురభి ట్రస్ట్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆకలి దప్పులతో ఉన్న వారి ఆకలిని



నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ తీరుస్తూ ప్రజా మన్ననలు పొందుతోంది. బుధవారం స్థానిక సర్వజన ఆస్పత్రి వద్ద నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు మళగవేలి లక్ష్మీరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇవాళ దాదాపు 200 మందికి పైగా అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామని, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, రవికుమార్ మణిదీప్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు

▸▸ మొదటి పేజీ తరువాయి

అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపి, తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా స్వామి దర్శనార్థం తరలివచ్చిన భక్తులు విద్యాలక్ష్మి అలంకారములో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీర్వచనం తీసుకున్నారు. తదనంతరం అమ్మ వారి చెంత తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా పశువులు..

### ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు

### వీధి రౌడీల్లా మారుతున్న పశువులు

### పాలు పితికి ఆవులను రోడ్డుపైకి వదులుతున్న యజమానులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ ముందు శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ముందు ఇతర ప్రాంతాల యందు రోడ్డుకు అడ్డంగా పశువులు ఉండటం వలన ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి బోల్తా పడి ప్రమాదాలకు గురవుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుదడము పై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పశువులు. కనేకల్ పట్టణములో పశువుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. తెల్లవారుజాము నుండి రాత్రి వరకు దారిలో షాపులకు వాహనాలు అడ్డంగా ఉండడం పడుకోవడం వలన ప్రజలకు నానా ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇదిగాక ప్రజలు కిరాణా షాపులు నందు సరుకులు తీసుకొని బయటికి వచ్చిన చేతుల్లోనే లాక్కుంటున్నాయి అలాగే స్కూటర్ నందు బ్యాగులో పెట్టిన కొద్దిసేపటికి అవి కూడా బ్యాగుల నుండి పీక్కుని తినడం ప్రజలు అదిలిస్తే కొమ్ములతో పొడవడానికి వస్తున్నాయని ప్రజలు భయాందోళన గురవుతున్నారు. పశువులు రోడ్డు కు అడ్డంగా పడుకోవడం వాహనాలుకు అడ్డంగా ఉండటము ప్రజలు ఎంత అదిలించినా ససిమేరా పక్కకు పోకుండా అలాగే రోడ్డు మీదే ఉంటున్నాయి. పశువుల కారణంగా కనేకల్ లోని ప్రజలు చాలా విసిగిపోతున్నారు.ఇప్పటికైన పంచాయితీ అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా పడుకున్న పశువులను తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రసాద్ వివరణ :** పశువులను రోడ్డుపైకి వదలరాదని మైక్ నందు పశువుల యజమానులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. పశువుల పాలు మాత్రమే పిండుకొని పశువులను రోడ్డుపైకి వదిలిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పశువులను ఇంటి వద్దనే ఉండేటట్లు చూసుకోవాలి లేదంటే గోశాలలకు తరలిస్తామని పశువుల యజమానులకు హెచ్చరించారు.



## కూడేరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు రెవెన్యూ మరియు, కడదరకుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంను వ్యవసాయ అధికారులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేశారు. అలాగే వివిధ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు మట్టి పరీక్షల ప్రాతిపదికగా సమగ్ర ఎరువుల యాజమాన్యం ప్రత్యామ్నాయ పంటలు సమగ్ర వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు, కడదరకుంట రెవెన్యూ గ్రామ సర్పంచి శ్రీమతి లలితమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు జయప్ప, బాట వెంకటేశ్, శ్రీధర్, రమేష్, లక్ష్మి దేవి, నాగరాజు, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఈఓ శైలజ, ఎంపిఈఓ యాస్మీన్, విహెచ్ఏ, సాజియా విఏహెచ్ఏ భవాని, మరియు గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

▸▸ మొదటి పేజీ తరువాయి

జరుగుతుందని తెలియజేశారు. అలాగే డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ హై స్కూల్సు మరియు కేజీబీవీలు మరియు ప్రైవేటు మరియు గవర్నమెంట్ విద్యాసంస్థలందు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగు కొనసాగించాలని తెలియజేశారు, క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్ర స్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ పి సిపిఎన్‌డిటి సెక్స్ సెలక్షన్ నేరమని,ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సామానమే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు మాట్లాడుతు సోషల్ మీడియాని పూర్తిగా ఉపయోగించు కోవాలని, బస్సులైతేనేమి ముఖ్యంగా ఆటోలు బ్యాక్ సైడు లింగనిర్ధారణ మెసేజ్ పెట్టి చట్టం అవగాన పోస్టర్స్ అతికించి ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో ఉన్న వివిధ అనుబంధ శాఖలు,స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శ్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మావతి, చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ రవికుమార్ పోలీస్ డిపార్ట్మెంట్ నుండి శ్రీ శ్రీకాంత్ గారు, ఆర్ డి టి సంస్థ డాక్టర్ దుర్గేష్,, రెడ్స్ సంస్థ భానుజా, డెమో త్యాగరాజు, ఆరోగ్యవిద్య బోధన అధికారి గంగాధర్ ,వేణు, విజయ్, షఫీ , కిరణ్ ,లీగల్ అడ్వైజర్ ఆషారాణి పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్‌లో పడి వ్యక్తి మృతి



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన నాగరాజు(36) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బుధవారం చెక్ డ్యామ్ లో పడి మృతి చెందారు. గ్రామంలో వ్యవసాయ కూలీగా పనులు చేసుకుంటు జీవనం సాగిస్తుండేవారన్నారు. పనులకు వేల్లిన అతను గ్రామ సమీపంలోని చెక్ డ్యామ్ పై వేళున్న సమయంలో కాలుజారి డ్యామ్ లో పడిన అతన్ని గ్రామస్తులు ప్రభుత్వ అసుపత్రికి తీసుకోనిరాగ మార్గమధ్యంలో మృతి చెందనట్లు వైద్యులు నిర్ధారణ చేశారు.



## ఇసుక అక్రమ రవాణాపై శింగనమల పోలీసుల గట్టి చర్యలు

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో.. అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసిన సీఐ కౌలుట్లయ్య

**శింగనమల,మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమ రవాణాపై శింగనమల పోలీసుల గట్టి చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేశామని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలిపారు. మండల పరిధిలోని నాయనపల్లి క్రాస్ సమీపంలో ఇసుక అక్రమంగా టిప్పర్లలో తరలిపోతున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి పట్టుకున్నామని తెలిపారు. నాయనపల్లి క్రాస్ సమీప ప్రాంతాల నుంచి అనంతపురంనకు అక్రమంగా తరలి వెళుతున్న రెండు అక్రమ ఇసుక టిప్పర్లును అదుపులోకి తీసుకుని తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఈ రెండు ఇసుక టిప్పర్లను శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించామని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.

## నేటి నుంచి దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ, గోపుర కలశ ప్రతిష్టాపన





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామంలో గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు శ్రీ దుర్గా దేవి ప్రతిష్ఠ మరియు కలశ ప్రతిష్టాపన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తి శ్రీ శాలివాహన శక సంవత్సరం 1946 శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం అశ్వియుజ మాసం శుక్ల సప్తమి గురువారం ఉదయం అమ్మవారి విగ్రహం గ్రామోత్సవం నిర్వహించబడును, తదుపరి అమ్మవారికి శయ్యాధివాసం జరుపబడును, సాయంత్రం 4:30 నుండి గణపతి, నవగ్రహ, దుర్గ వాస్తు హెూమం, చండీ రుద్ర హెూమం, వేద స్వస్తి మహా మంగళహారతి జరపబడును. ఆశ్వీయుజ మాసం శుక్ల అష్టమి(దుర్గాష్టమి) 11 వ తేదీ శుక్రవారం ఉదయం7: 30 నిమిషాల నుండి 8:15 నిమిషాల మధ్య తులా లగ్న శుభ పుష్కరాంశం నందు శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట మరియు ఉదయం 9:30 నుండి 10:30 నిమిషాల మధ్య వృశ్చిక లగ్న శుభ పుష్కరాంశమందు గోపుర కలశ ప్రతిష్టాపన మహెూత్సవం నిర్వహించబడును, వచ్చిన భక్తులకు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించబడును. పై పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దుర్గాదేవి కృప పొందవలెనని దుర్గాదేవి భక్తులు, గ్రామ ఉద్యోగ సంఘం సభ్యులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరడమైనది.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# మళ్ళీ దొంగతనం

**ఏకంగా ఇనుప లింకును తొలగించి రాగి కడ్డీలను ఎత్తుకెళ్లిన దుండగులు**

**చోద్యం చూస్తున్న సిబ్బంది**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మరోసారి దొంగలు తమ చాకచక్యాన్ని ప్రదర్శించారు. మంగళవారం అర్ధరాత్రి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ లోని రాగి కడ్డీలను ఎత్తుకెళ్లిన వైనం చోటుచేసుకుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగతనాల పరంపర కొనసాగుతూనే ఉంది. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన వారు కరువైన్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ద్విచక్ర వాహనాలు, వాహనాలకు అమర్చిన బ్యాటరీలు, సెల్ఫోన్ లా దొంగతనాలు తరచుగా చోటు చేసుకుంటున్నా నేపథ్యంలో ఈసారి ఏకంగా ఆక్సిజన్ ప్లాంటుకు అమర్చిన రాగి కడ్డీలను ఎత్తుకెళ్లిన వైనం చోటు చేసుకుంది. నిత్యం పర్యవేక్షణ ఉండాల్సిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం దొంగతనాలకు నిలయంగా మారింది. అధికార యంత్రాంగం సెక్యూరిటీ సిబ్బంది కనీస చర్యలు కూడా తీసుకోకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు.

**దొంగతనాలకు అడ్డుకట్ట వేసే వారే లేరా...?**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వాహనాల చోరీ బ్యాటరీల చోరీ ఇలాంటి సంఘటనలు రోజువారిగా చోటు చేసుకుంటున్న లక్షలు వేచించి ప్రతినెల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బందికి చెల్లిస్తున్న ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిని అడ్డుకట్ట వేయాల్సిన వారు కనీస చర్యలు కూడా చేపట్టడం లేదంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజువారిగా వాహనాల దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయని వీటికి అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం కనీస చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి దుర్భరమైన పరిస్థితి నెలపొందని వాపోతున్నారు.





# సరస్వతీ నమస్తుభ్యం...

## మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలు వితరణ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మలనుగన్న అమ్మ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు సాక్షాత్కరించారు. అమ్మవారి దేవాలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను ఆయా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు వితరణ గావించారు. సరస్వతి మాత జన్మదిన నక్షత్రం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు విద్యార్థులు అమితాశక్తి చూపించారు. అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీ అక్కుల్ కోట్ శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రసాదం దాతలు సరస్వతి, జయ చంద్రారెడ్డి, అనిల్ కుమార్, నాగరాజు, నాగేంద్ర ప్రసాద్, సరస్వతమ్మ, కృష్ణమూర్తి, శివ జ్యోతి అభి లకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో అనంతశ్వరి అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలకు వచ్చిన భక్తులకు విద్యార్థులకు



పెన్నులు అందజేశారు. అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం లో చందు చామంతి పువ్వులతో అమ్మవారి అలంకరణ నయన మనోహరంగా ఉంది. అధ్యక్షులు ఫణిరాజ్, కిషోర్ బద్రి జగన్నాథం తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నర్స నాయని కుంట లో వెలసిన సత్య చౌడేశ్వరి దేవి సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనగా మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు.



## పెద్ద హమాలీ సంఘం కార్యాలయ మరమ్మతు పనులకు..

**పయ్యావుల సోదరుల చేయూత**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఆర్థిక మంత్రి పయ్యావుల, ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెద్ద హమాలీ సంఘం కార్యాలయం మరమ్మత్తు పనులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమని స్థానిక పంచాయతీ గౌరవ సభ్యులు రామాంజనేయులు, పార్టీ బూత్ కన్వీనర్ మీనుగ పెద్దన్న తెలిపారు. బుధవారం పట్టణంలోని పెద్ద హమాలీ యూనియన్ కార్యాలయం పై కప్పు పనులను సంఘం సభ్యులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ హమాలి యూనియన్ కార్యాలయం పైకప్పు పూర్తిగా దెబ్బతినడంతో హమాలీలు తీవ్రమైన ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ఈ విషయాన్ని గతంలో పయ్యావుల సోదరుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఎన్నికల అనంతరం హమాలి కార్యాలయం పైకప్పు పనులు నిర్వహణకు తమ వంతు ఆర్థిక సహకారం అందిస్తామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు హమాలీలకు గతంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం హమాలీ కార్యాలయం స్లాబ్ పనుల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సాయం అందజేశారని, వారి చేయూతతో మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు హమాలి సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ముష్టార్ భాష, చిన్న మోదుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మసేద్య పరికరాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

విస్తీర్ణంలో తమ రైతు వాటాలను డిజిటల్ పేమెంట్స్ రూపంలో చెల్లించారన్నారు. జిల్లాలో 342 మంది రైతులకు 409.63 హెక్టార్ల విస్తీర్ణంలో సూక్ష్మసేద్య పరికరాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులు తమ సందేహాల నివృత్తికై మండలాలలో పనిచేసే క్షేత్రస్థాయి అధికారులైన మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్స్ ను ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలోని డి.హిరేహాల్, బొమ్మనహాల్, కనేకల్, గుమ్మగట్ట, రాయదుర్గం మండలాలకు సంబంధించి మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ బి. లక్ష్మీనారాయణ (ఫోన్ నంబర్ : 7995010061)ను సందేహాల నివృత్తికై రైతులు సంప్రదించాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప, కూడేరు, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాలకు సంబంధించి ఎంఐఏఓ జె.శ్రీరాములు (ఫోన్ నంబర్ : 7995010078)ను, రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాలకు సంబంధించి ఎంఐఏఓ డి.హరిత (ఫోన్ నంబర్ : 79950 10062)ను సంప్రదించాలని తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాలకు సంబంధించి ఎంఐఏఓ పి.సుశీలమ్మ (ఫోన్ నంబర్ : 7995010063)ను సంప్రదించాలని, తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, తాడిపత్రి, యాడికి మండలాలకు సంబంధించి ఎంఐఏఓ వై.విజయ భాస్కర్ (ఫోన్ నంబర్ : 8142991661)ను సంప్రదించాలని సూచించారు. సింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల, పుట్లూరు, సింగనమల, యల్లనూరు మండలాలకు సంబంధించి దిలీప్ కుమార్ (ఫోన్ నంబర్ : 6309928357)ను సంప్రదించాలని, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాలకు సంబంధించి చిన్న మల్లేష్ (ఫోన్ నంబర్ : 7995010059)ను మరియు అశ్విని (ఫోన్ నంబర్ : 6309928355)ని సంప్రదించాలని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## గుంతకల్లు, దంచర్లలో పొలం పిలుస్తోంది





**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలములోని గుంతక ల్లు మరియు దంచర్ల గ్రామముల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమ ము నిర్వహించడం జరిగినది. ఇందులో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, నూతన వ్యవసాయ పద్ధతులు, వివిధ పంటలలో ఎరువుల యాజమాన్య పద్ధతులు, పంట సాగులో తీసుకోవాల్సిన మెలుకువలు, రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి, ఎక్కువ నికర ఆదాయం వచ్చేలా వ్యవసాయం చేసుకోవాలని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ శాఖ సిబ్బంది నాగరాజు, అఖిల్, గ్రామ పశు సంవర్ధక శాఖ సహాయకులు విజయ్ మరియు గ్రామ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు పద్మావతి అమ్మవారకి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవి మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ సరస్వతి దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు శాస్త్రోక్తముగా జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బుధవారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు బెలుగుప్ప మండలం జడ్పిటిసి మమత, త్రిలోక్ రెడ్డి (రామసాగ్రం)కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## రూ.5కే నాణ్యమైన భోజనం పెట్టే అన్న క్యాంటిన్

### ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని, ఎంపీ అంబికా



శెట్టూరు, మేజర్ న్యూస్ : సామాన్య ప్రజల కడుపు నింపేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5రూపాయలకే నాణ్యమైన భోజనం పెట్టేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగ నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ను కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. భోజనం చేసే వారి కోసం ఫిల్టర్ వాటర్ ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన సొంత నిధులు వెచ్చించి తాగునీటి ప్లాంటును ఏర్పాటు చేసి ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని పార్టీ నాయకులతో కలసి అన్న క్యాంటీన్ లో భోజనం వడ్డించి, అక్కడే భోజనం చేశారు.

## ఈ-పంట నమోదుపై జిల్లా కలెక్టర్ సూపర్ చెక్

### పూలకుంట గ్రామంలో దానిమ్మ సాగు పరిశీలన

అనంతపురం మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం పూలకుంటలో ఈ-పంట నమోదుపై సూపర్ చెక్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, నిర్వహిం చారు. బుధవారం చియ్యేడు రెవెన్యూ పొలం, పూలకుంట గ్రామం వద్ద రైతు అక్కమ్మకు చెందిన దానిమ్మ తోటలో సూపర్ చెక్ నిర్వహించి, అందులో వచ్చిన డేటాని జిల్లా కలెక్టర్ నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఎడిఏ రవి, టెక్నికల్ ఆఫీసర్ శంకర్ లాల్, ఎంఏఓ శశికళ, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, ఏఈఓ మురళీకృష్ణ, విహెచ్ఏ కవిత, ఎంపిఈఓ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

## పని చేసేచోట మానసిక ఆరోగ్యం చాలా అవసరం

### ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, ప్రొఫెసర్ ఆఫ్ సైక్రియాటిస్ట్ డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్..

అనంతపురం, మేజర్ న్యూస్: ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అంటారు. కానీ మానసిక ఆరోగ్యం లేకుండా అసలు ఆరోగ్యమే లేదు. మానసిక ఒత్తిడి ఆందోళన లాంటివాటి వల్ల చిన్న వయస్సు లోనే అధిక రక్త పోటు ,షుగర్ , గుండె పోటు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పై అవగాహనను ప్రజలలో పెంచేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతిఏటా అక్టోబర్ 10 వ తేదీ ప్రపంచ మానసిక ఆరోగ్య దినం నిర్వహిస్తున్నారని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ప్రొఫెసర్ ఆఫ్ సైకియాట్రి డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ అన్నారు. గణాంకాల ప్రకారం భారతదేశ జనాభాలో 15 శాతం మానసిక ఆరోగ్యం తో బాధపడుతు న్నారని, 2017 గణాంకాల ప్రకారం మన దేశంలో విద్యార్థులలో ప్రతి ఏడుగురిలో ఒకరికి తేలికపాటి నుండి తీవ్రమైన మానసిక రుగ్మతలు ఉన్నాయన్నారు. అందువలన ఈ వ్యాధులపై అవగాహన పెంచుకుని వైద్యం పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మానసిక రుగ్మతలపై అవగాహన పెంచుతూ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ప్రతిఏటా ఒక నేపథ్యం (థీమ్) నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ సంవ త్సరం థీమ్ పని ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని ప్రధానంగా చేశారు.



ఇది చాలా ముఖ్యమైన థీమ్ ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా 60 శాతం జనాభా ఉద్యోగస్తు లుగా ఉన్నారు. వారిలో దాదాపు ప్రతి ఏటా 3 వందల మిలియన్ ల మంది ఆందోళన, 280 మిలియన్ ల మంది కుంగుబాటు ( డిప్రెషన్) వంటి వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. దాదా పు 7 లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. దీనివల్ల ఉద్యోగుల ఉత్పాదక సామర్థ్యం తగ్గుతుందని, పనిచేసే రోజులు తగ్గుతున్నా యన్నారు. దేశ ఆర్థిక స్థితి కూడా తగ్గుతుంది, ఈ కారణంగా మన దేశంలో కూడా చాలావరకు అంటే 73 శాతం సంస్థలు తమ ఉద్యోగస్తులకు మానసిక ఆరోగ్యం కొరకు కౌన్సిలింగ్ సదుపాయాలు అందుబాటులో ఉంచారు. వీరిలో 71 శాతం సంస్థలు ఉద్యోగుల కుటుంబాలకు కూడా సేవలు ఇస్తున్నాయి, కానీ కేవలం 19 శాతం మాత్రమే దానిని వినియోగించు కుంటు న్నారు. ఇది కేవలం మానసిక వ్యాధుల పట్ల ఉన్న భయం వల్ల మాత్రమే ఈ పరిస్థితి మారాలంటే ప్రజలలో దీనిపై అవగాహన పెరగాలి, నిరాశ,ఆందోళన వంటి సమస్యల ను మొగ్గ దశలో గుర్తించగలిగితే వాటి నివారణ సులభతరం అవుతుంది, ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో మానసిక రుగ్మతల కొరకు స్క్రీనింగ్, కౌన్సిలింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు.

## ఉద్యోగస్తులలో మానసిక ఒత్తిడిని తగ్గించే మార్గాలు..

### డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్..

- పని వేళలు స్థిరంగా ఉండాలి.
- యోగా,మెడిటేషన్ వంటి వాటిని అందుబాటులోకి ఉంచాలి.
- సమయపాలన ఉండాలి.
- ఖచ్చితనమైన నిద్ర సమయం పాటించాలి.
- మత్తు పానీయాలకు, మత్తు పదార్థాలు కు దూరంగా ఉండాలి.
- సంస్థ అధికారులు ,నిర్ణీత సమయాలలో మానసిక నిపుణుల ద్వారా ఉద్యోగులకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించాలి.
- ఉద్యోగులు తమ పై అధికారుల ప్రవర్తన ఇబ్బందీ కలిగించే విధంగా ఉన్న యెడల దానిని ధైర్యంగా బయటికి చెప్పుకునే మానసిక స్థైర్యాన్ని నిపుణుల కౌన్సిలింగ్ ద్వారా వారికి కల్పించాలి.
- ఇలాంటి చర్యల ద్వారా ఉద్యోగులలో మానసిక సమస్యలు ను తగ్గించవచ్చు అని డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ పేర్కొన్నారు.

# మధు కబ్జా చిత్రం..

» మొదటి పేజీ తరువాయి







హక్కుదారుల ను భయభ్రాంతులకు గురిచేసిన ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు కబ్జా చేసిన 36 సెంట్లను కట్టబెట్టిన వ్యవహారం ఇది. బాధితుల పక్కా ఆధారాలతో పాఠకుల ముందుకు "మధు కబ్జా చిత్రం".

### వివాదాలకు కేరాఫ్ గా ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్..

సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి వివాదాలకు కేరాఫ్ గా ఉన్న ఆ పోలీస్ అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన తర్వాత మరింత రాటు

## నా ప్లాట్‌లో వేసిన పునాదిని రాయల్ మధు, సీఐ దగ్గరుండి తొలగించారు..

### బాధితురాలు గంగ రత్న..



నేను ప్లాట్ కొన్న తర్వాత నా స్థలంలో వేసిన పునాదిని కూడా రాయల్ మధు సర్కిల్ ఇన్స్పెక్టర్తు పీల్చుకొని వచ్చి దగ్గరుండి తొలగించారు. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించాం. కేసు కోర్టులో ఉండగానే కాంపౌండ్ వాల్ నిర్మించారు. అప్పటికే సర్కిల్ ఇన్స్పెక్టర్ బినామీ మేరవ నారాయణ గంజాయి కేసులో ముద్దాయి కావడంతో ఇద్దరికీ విభేదాలు వచ్చాయి. తమ కేసు కోర్టులో ఉండగానే మధు ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ బావమరిది పేరిట దొంగ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించాడు. తమకు పోలీస్ ఉన్నతాధికారులే న్యాయం చేయాలని గంగరత్న వేడుకుంటోంది.

## మధు మాకు రాసిచ్చాడని.. 12 సెంట్లు కబ్జా చేశారు..

### -బాధితుడు నాగరాజు..

రాచానపల్లి సర్వే నంబర్ 216/2 ప్లాట్ నెంబర్ 181, 182, 183, 184 లలో మొత్తం 12 సెంట్లు కొనుగోలు చేశాను. ఆ తర్వాత ఇందులో ఐదు సెంట్లు నా చెల్లెలు జ్యోతి పేరు పై రిజిస్ట్రేషన్ చేయించాను. అలాగే నా మిత్రుడు భార్య గంగరత్నకు 2020 సంవత్సరంలో ఏడు సెంట్లు విక్రయించాను. ఈ క్రమంలో ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ తనను ఇంటికి పిలిపించి రాయల్ మధు ఈ ప్లాట్ లను నా వద్దనున్న మెరవ నారాయణ కు విక్రయించాడు. ఇక మీరు ఈ ప్లాట్లలోకి రావద్దని హుకుం జారీ చేశారు. సార్ ఈ ప్లాట్లను మేము కొన్నాము కదా అని అడగ్గా.. ఇచ్చినంత తీసుకొని వెళ్ళు.. అని చెప్పడంతో.. మేము కొన్న ధర అయినా ఇప్పించండి సార్ అని వేడుకున్నాను. అసలు మీకు ఇచ్చేది లేదు. మధు తో పెట్టుకుంటే ఏమవుతుందో మీకు తెలియదని హెచ్చరించాడని బాధితుడు నాగరాజు వాపోయాడు.

తేలిపోయారని పోలీస్ వర్గాలే అంటుంటాయి. ఈ క్రమంలోనే మాయల్ మధు ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో జతకట్టాడు. ఇంకేముంది.. రియల్ దందాలో వారి వ్యవహారానికి ఎదురులేకుండా పోయింది. ఇదే క్రమంలో రాచానపల్లి సర్వే నెంబరు 216/2 లో దాదాపు 36 సెంట్లను మాయల్ మధు ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుచరుడిగా చెప్పుకునే బినామీ మెరువ నారాయణస్వామి పేరిట దొంగ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి ఓ గంజాయి కేసులో ఇరుక్కోవడంతో ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ అత్యంత చాకచక్యంతో తన బావమరిది పై రిజిస్ట్రేషన్ చేయించడంతో అసలైన హక్కుదారులు రోడ్డున పడ్డారు. ఎంతోమంది బాధితుల మనో వేదనతో శ్రీ సాయి దేవా ఎస్టేట్స్ లేఅవుట్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్, మాయల్ మధు ప్లాట్ లతోపాటు పాపాలను మూటగట్టుకున్నారు.

### తిలాపాపం తలా పిడికెడు..

### ప్రజా ప్రతినిధికి మధు ఇచ్చిన వాటాలు..

రాచానపల్లి శ్రీ సాయి దేవా ఎస్టేట్స్ లేఅవుట్‌ను చెర పట్టిన మధు పక్కా ప్లాన్‌తో హక్కు దారులను బెదిరించేందుకు ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు లేఅవుట్లో కబ్జా చేసిన స్థలంలో వాటా ఇచ్చాడు. పోలీస్ బలం మాత్రమే సరిపోదని బాగా తెలిసిన మాయల్ మధు ఓ ప్రజా ప్రతినిధికి సైతం భారీ మొత్తంలో వాటాలు పంపి,




అటువైపు ఎవరు కన్నెత్తి చూడకుండా చేయడంలో సఫలీకృతులయ్యారని స్పష్టమవుతోంది. రాజకీయ అండదండలు లేకుండా ఇంతమంది అసలైన హక్కుదారులను బజారుకీడ్చడం అంత ఈజీ కాదు. మరి ఎవరు ఆ ప్రజా ప్రతినిధి.. ఆయనతోపాటు అప్పటి ప్రతిపక్షంలో ఉండి లో లోన సహాయ సహకారాలు అందించిన చోటా నాయకులు ఎవరు.. మాయల్

## ఇంటికి పిలిపించి బెదిరించారు..

### బాధితుడు కాకర్ల రంగనాయకులు..



రాచానపల్లి సర్వేనెంబర్ 216/2 ప్లాట్ నెంబర్ 179 లో 4.50 సెంట్లు కాకర్ల నారాయణస్వామి కొనుగోలు చేయగా.. ప్లాట్ నెంబర్ 180 లో 8.30 సెంట్ల స్థలాన్ని కాకర్ల రంగనాయకులు 2018 వ సంవత్సరంలో కొనుగోలు చేశారు. 2020లో రాయల్ మధు, ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంటికి పిలిపించి ఈ ప్లాట్లు నాను చూడు మేరవ నారాయణ కు చెందినవి ఇక మీరు ఈ ప్లాట్ ల వద్దకు వస్తే మర్యాద తప్పొల్సి వస్తుందని హెచ్చరించారు. మంచిగా మాట వింటే అంతో ఎంతో డబ్బులు ఇస్తామని ఒత్తిడి చేసి కొంత మొత్తాన్ని చేతిలో పెట్టే ప్రయత్నం చేశారు. మేము ఒప్పుకోకపోవడంతో మాపై మధు బెదిరింపుల పర్వానికి దిగాడు. తాము కోర్టును ఆశ్రయించామని ఇప్పటికీ కోర్టులో కేసు నడుస్తున్నదని బాధితుడు కాకర్ల రంగనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.



మధు తన భూ దాహంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులను వాడుకున్న వ్యవహారాన్ని కళ్ళకు కట్టినట్టుగా.. బ్లాక్ బస్టర్ న్యూస్ గా మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

# ప్రజల సహకారంతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యం

## - ఎంపీడీఓ నిర్మలాకుమారి




శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉప సర్పంచులు,వార్డు మెంబర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంను ఎంపీడీఓ నిర్మలా కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నిర్మలా కుమారి మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతోనే గ్రామపంచాయితీల అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. గ్రామ పంచాయితీలలో మౌలిక వసతులు ఏర్పాటు, వనరులు, ఆదాయం, నిధుల లభ్యత,గ్రామ ప్రజల ప్రాధాన్యత ప్రకారం నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్యం,త్రాగునీరు,వీధిలైట్లు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు . ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ వెంకట లక్ష్మమ్మ, పలువురు ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోండి

## - జిల్లా విద్యా శాఖాధికారి మీనాక్షి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎంఎంఎస్) పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ %షఒఒ.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఙఅ% నందు అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల కు నమోదు చేసుకునేందుకు చివరి తేదీ 15 అక్టోబర్ 2024 వరకు పొడిగించడం జరిగిందని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి ధ్రువ పత్రాలు అవసరం లేదని కానీ పరీక్ష వ్రాసే సమయానికి రూ.100/ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50/ పూర్తి వివరాలకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్సైటు www.bse.ap.gov.in నందు గాని లేదా సంబంధిత జిల్లా శాఖ వారి కార్యాలయంలో గాని తెలుసుకోవలసినదిగా శ్రీ సత్య సాయి జిల్లా డీఈఓ మీనాక్షి ఒక ప్రకటనలో తెలపడమైనది.

# గిరిజన తండాల్లో సమస్యలను పరిష్కరించాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలోని గిరిజన తండాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించి కనీస వసతులు కల్పించాలని బుధవారం అమరావతిలో టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికు గిరిజన నాయకులు డి.ఎర్రిస్వామి, టిడిపి నాయకులు ఎడపల్లి మంజు వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ జిల్లాలో గిరిజన తండాల్లో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందించాలని వారు మంత్రిని కోరారు. మంత్రి స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# సరస్వతిదేవి అలంకరణలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : సరస్వతి దేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి భక్తులకు దర్శమించింది. రాయదుర్గం పట్టణంలోని కోట ఏరియాలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వర దేవి ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఉదయం నుంచి అమ్మవారి అనుగ్రహానికి పెద్ద ఎత్తున భక్తులు పాత్రులు అయ్యారు. ఈ నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ కన్యకా పరమేశ్వర దేవాలయంలో ఏడో రోజు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అమ్మవారి భక్తులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారు ప్రతిరోజు ఓ అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. కన్యకా పరమేశ్వరి బుధవారం అమ్మవారు చదువుల తల్లి సరస్వతీ దివ్య అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పునీతులయ్యారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు.

# ఉద్యాన పంటలే అనంత వ్యవసాయానికి ఊపిరి : ఎమ్మెల్యే

## - ఉద్యాన వనశాఖ అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులకు తెలియజేయండి
## - ఉద్యానశాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం...



**రామగిరి మేజర్ న్యూస్:** తీవ్ర కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ఉద్యాన పంటలు ఊపిరి లాంటివని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాలకి చెందిన హార్టికల్చర్ అధికారులు ఎమ్మెల్యే సునీతను కలిశారు. ఉద్యానశాఖ అధికారులతో జరిగిన ఈ సమావేశంలో మండలాల్లో సాగవుతున్న పంటల పరిస్థితులు.. అలాగే రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చర్చించారు. వర్షాభావ పరిస్థితుల వలన ఖరీఫ్ లో పంటలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బోర్లు, బావుల కింద ఉద్యాన పంటల సాగుతోనే రైతులు జీవనం సాగిస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో వారిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యానశాఖ అందిస్తున్న పథకాల గురించి అధికారులు వివరించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద లబ్ధి పొందని రైతులకు పండ్ల తోటల విస్తరణ పథకం కింద అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. రైతులకు మామిడి, జామ, దానిమ్మ, సీతాఫలం, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, అంజూర, నేరేడు, ఎర్రచింత మొక్కల పెంపకానికి 5ఎకరాల లోపు 90శాతం, 5ఎకరాల పైన 70శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం తో పాటు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు బత్తాయి, అరటి తోటల విస్తరణకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు తెలిపారు. కుప్పం సీఈఓ నుంచి కూరగాయల నారు తెచ్చుకొనే రైతులకు ప్రోత్సాహకం కింద ఒక హెక్టర్ కు 20వేలు సబ్సిడీ కూడా ఉందన్నారు. బంతి, చామంతి పూల తోటల పెంపకానికి 10నుంచి 15వేల వరకు సబ్సిడీ, కమ్యూనిటీ ఫారం పాండ్స్ కు 20లక్షలు, వ్యక్తిగత ఫారం పాండ్స్ కు 75వేలు ఇస్తున్నట్టు చెప్పారు. ద్రాక్ష, దానిమ్మ, అంజూర పంటల రక్షణకు 50శాతం సబ్సిడీతో ఒక హెక్టర్ కు 32,500 మంజూరు చేస్తున్నట్టు వివరించారు. ప్యాక్ హౌస్ ల నిర్మానానికి 2లక్షలు, 75శాతం సబ్సిడీతో, ఎఫ్.పి.ఓ కలెక్షన్ సెంటర్స్ నిర్మాణానికి ఎంఐడీసీ కింద 6లక్షలు, ఆర్కేవై కింద 5.5 లక్షలు మొత్తం 11.50 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. 40శాతం సబ్సిడీతో తైవాన్, ట్రాక్టర్ల స్ప్రేయర్లు, 50శాతం సబ్సిడీతో మామిడి, అరటి పండ్లకు కవర్లు, 75శాతం సబ్సిడీతో ఆర్కేవీవై కింద సోలార్ కోల్డ్ రూమ్స్, కలెక్షన్ సెంటర్స్ మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉద్యానశాఖ నుంచి రైతులకు అందించే పథకాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ కూడా అన్ని పంటలకు ఉండేలా చూడాలన్నారు.

# మన ఊరు అభివృద్ధి మనందరి బాధ్యత

## -మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..
## - ఊరుబాగుకోసం 'జెసి' వడి వడి అడుగులు
## - అభివృద్ధికి అంశాల వారీగా ప్రాధాన్యత..

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఊరి బాగు కోసం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో అన్ని అంశాల్లోనూ వెనుకబాటుకు గురై.. మౌలిక సదుపాయాల లోటు పాట్లతో పట్టణ ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొంత కాఠిన్యం ప్రదర్శిస్తున్నప్పటికీ అందులో అభ్యర్థనే మెండుగా ఉంది. సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రిలో జేసీప్రభాకర్ రెడ్డి తనయుడు జేసీ అస్మిత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే గత రెండు నెలలుగా జెసి ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ వచ్చారు. ఎట్టకేలకు ఆయన ఈనెల 3వ తేదీన సంపూర్ణ ఆరోగ్యంతో తాడిపత్రిలోకి అడుగుపెట్టారు. అడుగు పెట్టిందే ఆలస్యం.. విశ్రాంతికి తావివ్వకుండా తాడిపత్రి పట్టణ బాగోగులు, అభివృద్ధి పట్ల దృష్టి సారించారు. ఇందులో ప్రాధాన్యత క్రమంలో అంశాలను ఎంచుకున్నారు. ఒక్కటొక్కటిగా అమల్లోకి తెచ్చి ఊరును బాగు చేయాలని తలంచారు. ఇందులో భాగంగానే ముందుగా ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని, రెండవదిగా పట్టణ నలువైపులా గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించే పనికి పూనుకున్నారు. ఇదే విషయమై ఆయన రెండు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో రియేటర్లు, మున్సిపల్ లైసెన్స్డ్ ఇంజనీర్లు, డాక్యుమెంట్ రైటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడిపత్రి పట్టణ అభివృద్ధికి రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రధాన భూమిక వహిస్తుందన్నారు. అలాగే రోజురోజుకూ విస్తరిస్తున్న పట్టణ భౌగోళిక విస్తీర్ణాన్ని, అలాగే కొత్తగా వెలుస్తున్న వెంచర్లలో



అవసరమైన మౌలిక సదుపాయా లు ఉండేలా చొరవ చూపాలని ఆయన వారికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లే అవుట్లు లేకుండా, మౌలిక సదుపాయాల కల్పనకు వెసులుబాటు లేకుండా వెంచర్లు నిర్మించినా, ప్లాట్ల వ్యాపారం చేసినా సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఇందుకు వారు కూడా అంగీకరించారు. అలాగే రెండవదిగా తాడిపత్రి పట్టణ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేలా ఉంచేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే బుధవారం మరో సమావేశం ఏర్పాటు చేశారు. ఇక్కడ కూడా ఆయన మాట్లాడుతూ.. తాడిపత్రి పట్టణం నలువైపులా శివారు ప్రాంతాల్లో ఎక్కడ చూసినా వ్యర్థాలతో నిండిపోయిందన్నారు. దీనిని అలాగే వదిలేస్తే భవిష్యత్తులో మరింత ఇబ్బందికరంగా మారుతుందన్నారు. అందుకే శివారు ప్రాంతాల్లో ఎక్కడే కానీ వ్యర్థాలు ఉండకూడదన్నారు ప్రధానంగా పుట్లూరు రోడ్డు కడప రోడ్డు చుక్కలూర్ రోడ్డు లో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయన్నారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు తమ ఫ్యాక్టరీల్లో వ్యర్థాలను తీసుకొచ్చి ఎక్కడబడితే అక్కడ రోడ్డు దగ్గర్లో వేసి వెళ్తున్నారన్నారు. గురువారం నుండి ఇలాంటి వాటికి స్వస్తి పలకాల్సిందేనన్నారు. నలువైపులా వ్యర్థాలను తోలే వాహనాలను గుర్తించేందుకు అధునాతనమైన టెక్నాలజీతో కూడిన చిప్పు సిస్టంతో కూడిన సీసీ కెమెరాలు అమరుస్తున్నామన్నారు. దయచేసి వ్యర్థాలను తూలే ట్రాక్టర్లు ఇతర వాహనాలు పట్టుబడితే వాటిని విడిపించాలని ఎవరేగానీ తన వద్ద సిఫారసు తీసుకురావద్దని పదేపదే హితవు పలికారు. ఒక్కసారి వ్యర్థాలు తోలే ట్రాక్టర్లు, ఇతర వాహనాలు పట్టుబడితే ఇక జీవితంలో వాటిని విడిపించుకోలేరని హుకుం జారీ చేశారు. అలాగే ఇటీవల కాలంలో తాడిపత్రి పట్టణంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి కాలువలు పూ డిపోయాయన్నారు. ఖాళీగా ఉన్న స్థలాల్లో పెరిగిన కంపచెట్లను ఆయా స్థలాల యజమానులు వెంటనే తొలగించుకోవాల్సిందిగా ఆదేశించారు. దీనికి రెండు నెలలపాటు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో మున్సిపాలిటీ తరఫున కంప చెట్లను తొలగించి ఆ స్థలం మరొకరి రిజిస్టర్ కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని.. తాను ఎవరిని నష్టపరచాలని గాని ఎవరిని ఇబ్బంది పెట్టాలని గాని తన చర్యలు ఉండడం లేదన్నారు. కేవలం తాడిపత్రి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కొంత కఠినంగా వ్యవహరించాల్సి వస్తోందన్నారు. దీనిని అన్యధా భావించవద్దని మరోసారి మనవి చేశారు.

# సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర అమోఘం

-పాత్రికేయులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలి
- సంధా రాఘవ




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర అమోఘం అని, పాత్రికేయులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లి సమాజ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, పాత్రికేయుల సంక్షేమ నిధికి తన వంతుగా ఐదు లక్షల రూపాయలు ఇస్తానని సంధ రాఘవ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా సంధ రాఘవ మాట్లాడుతూ విలేకరులందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పాత్రికేయులు ఉంటున్నారని, ప్రజలకు సేవ చేయుటలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని వారు కొనియాడారు. సమాజ మార్పుకు పాత్రికేయుల గొప్ప పాత్ర వహిస్తూ, వెనలేని సేవలు చేయడం మరువ రానివని తెలిపారు. పాత్రికేయుల సలహాలు, సూచనలతోనే అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు న్యాయం చేయాలన్న, చట్టపరంగా చేయాలన్న పాత్రికేయులే ముఖ్యపాత్ర వహిస్తున్నారని తెలిపారు. ప్రతి పాత్రికేయుడు ఆరోగ్య, విద్యా విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రస్తుతమున్న కమిటీ భవిష్యత్తులో మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు పాత్రికేయుల కృషి ఎంతో అవసరమని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ కు కమిటీ మెంబర్లు కూడా పూర్తి దశలో సహకరించినప్పుడే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. అదేవిధంగా పాత్రికేయుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ కమిటీ విలేకరుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, ఆ ఏర్పాటుకు తనవంతుగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. ప్రభుత్వాలు మారిన పాత్రికేయుల యొక్క అభివృద్ధి అంతంత మాత్రమే ఉందని తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. దసరా పండుగ పురస్కరించుకొని, అదేవిధంగా తన కూతురు సందా శ్రీనిత పుట్టినరోజు సందర్భంగా 43 మందికి నిత్యావసర సరుకులను తాను అందజేయడం తనకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. భవిష్యత్తులో నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. తదుపరి ప్రెస్ క్లబ్ వారు సందా రాఘవ, సందా రవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జింక పురుషోత్తం, పూజారి జనార్దన్, చందు, సాయి కే. హరి, పురుషోత్తం గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన, కార్యదర్శి మురళిగౌడ్, కోశాధికారి నాగభూషణ తోపాటు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, సీనియర్, జూనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ఏర్పాటు చేయండి..

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలోని రెవిన్యూ, మండల పరిషత్, వ్యవసాయ, ఐకెపి ఆధార్, బియ్యం గోడౌన్, ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖల మండల కార్యాలయాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలుగా ఉండి రాళ్లు ఏర్పడినాయి. మండల ప్రజానికం వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయాలకు వందలాది మంది వస్తూ పోతుంటారు. మండల పరిపాలన అధికార యంత్రాంగం నిత్యం రాకపోకలు జరిగే రోడ్డు అధ్వాన స్థితిలో ఉండడం దుర్మార్గం ఆశ్చర్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలు, పాదాచారులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి కొద్దిపాటి వర్షానికే బురదమయం అవుతున్నది. ప్రజల సౌకర్యార్థం పరిపాలన యంత్రాంగం రాకపోకలను దృష్టిలో ఉంచుకొని ప్రజాసంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం మరియు భవన నిర్మాణ కార్మిక సంఘాలు రోడ్డు సమస్యను గుర్తించి మరమ్మత్తులు మరియు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జూనియర్ అసిస్టెంట్ మాట్లాడుతూ తప్పకుండా తాత్కాలికంగా గుంతలు పూడ్చే పని ఏర్పాటు చేసి సీసీ రోడ్డు ఏర్పాటు కోసం మండల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. వీలైనంత తొందరలో పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో 48 గంటల పాటు రిలే నిరాహార దీక్ష ద్వారా నిరసన వ్యక్తం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వ్యవసాయాధికారులు ఈ క్రాప్‌లో నమోదు చేసిన పంటలను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండల పరిధిలోని పాలసముద్రం, మల్లాపల్లి, పులేరు, మలసముద్రం, గౌనివారిపల్లిలో పర్యటించి రైతులు వేసిన పంటలను పరిశీలించారు. రైతులు వేసిన పంటలను వ్యవసాయాధికారులు ఈ క్రాప్‌లో నమోదు చేయగా ఆ పంటలను జాయింట్ కలెక్టర్ పరిశీలించి రైతుల నుండి ఏ పంట వేశారు, వ్యవసాయాధికారులు మీ పంటను ఈ క్రాప్‌లో ఏ పంటగా నమోదు చేశారన్న విషయాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి ఏట రైతులు ఈ క్రాప్‌లో పంటను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం వ్యవసాయ ఏడి అల్తాఫ్ అలిఖాన్, ఎమ్మార్వో మారుతిప్రసాద్, మండల వ్యవసాయాధికారి మునికృష్ణతో పాటు ఆర్బి లు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పసుపులేటి వెంకటేష్ మృతికి

## ఎంపీ బీకే పార్థసారథి నివాళులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మాజీ వార్డ్ మెంబర్ నర్సింపల్లి పసుపులేటి శ్రీనివాసులు తండ్రి వెంకటేష్(75) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకొన్న హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహ, చంద్రజ్ ఉమర్ ఖాన్, వెంకట రంగా రెడ్డి, సోమశేఖర్, మణి శేఖర్, రెడ్డి, జనసేన సురేష్, రంగ స్వామి, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కోన ఉప్పలపాడు సర్పంచ్



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం ఎంపీడీవో వీర్రాజును కోన ఉప్పలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ రామలక్ష్మమ్మ పూలమాలలతోనూ శాలువాతోను ఘనంగా సత్కరించారు. నూతన ఈఓఆర్డి శశికళ, నూతన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన అనంతరం వారిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామాంజనేయులు, గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, క్షేత్ర సహాయకుడు గాంధీ, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అండర్ 14

## జూడో పోటీలలో నసనకోట విద్యార్థి ప్రతిభ



**రామగిరి మేజర్ న్యూస్:** జాతీయస్థాయిఅండర్ 14 జూడో పోటీలలో మండలంలోని నసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తలారి జయసింహ అక్టోబర్4 వ తేది నుండి 8 వ తేది వరకు గుజరాత్ మెహసన లోని సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన 68 వ జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలలో 25 కేజీల విభాగంలో జయ సింహ కాంస్య పతకం సాధించడం జరిగిందని నసనకోట పాఠశాల పిడి చామంతి తెలిపారు. ఈ పోటీలలో మొత్తం 26 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలు పాల్గొన్నాయి. కాంస్య పథకం సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరత్న, పీడీ చామంతి మరియు పాఠశాల ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు, పాఠశాల కమిటీ, తల్లితండ్రులు తో పాటు గ్రామ ప్రజలు అభినందించి శుభాకాంక్షలు తెలియచేసారు.

## సరస్వతి దేవి అలంకరణలో ఎల్లమ్మ తల్లి...



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల కుటుంబం ఇలవేల్పు దైవం ఎల్లమ్మ అమ్మవారు శరన్నవరాత్రి లో భాగంగా బుధవారం చదువుల తల్లి సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చింది. సరస్వతీ దేవి జ్ఞానానికి నిలయము. సరస్వతీ దేవిని చేతిలో వీణతో ,ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని నైవేద్యములను సమర్పించారు.

## బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

-మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధ నేతల సిబ్బంది పోస్టులను పొరుగు సేవలు ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆసక్తిగల మహిళా అభ్యర్థులు రామగిరి ఎంఆర్సి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవాల్సిన వారు తమ వెంట ఆధార్ కార్డు, రేషన్ కార్డును, ఒక పాస్ సైజు ఫోటోను తీసుకొని రావాలని ఆయన తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్వీకరిస్తామని ఆయన తెలిపారు.

## పాలసముద్రం రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ లో హిందూపురం పాలసముద్రం క్రాస్ ప్రధాన రోడ్డు మరమ్మతులు చేయించాలని స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు ఎంపీ బి.కె పార్థసారథి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లాల చెరువు చంద్ర (రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్), బి.ఎ. మనోహర్ (క్లస్టర్ ఇంచార్జ్ ), మండల ఉపాధ్యక్షుడు మూర్తి, గంగాధర్ (స్టోర్ డీలర్) అంజినప్ప, ఉదయ్, మల్లికార్జున, జయచంద్ర రెడ్డి, ఇర్షాద్ (స్టోర్ డీలర్) పుర్రె ఆదినారాయణ తదితరులు పాల్గొని ఈ రోడ్డు ఆర్ అండ్ బి పరిధిలో లేనందున తాత్కాలిక మరమ్మతులు చేయాలని ఆదేశించడంతో మరమ్మతులు చేయడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్ గల సరస్వతి దేవి అలంకరణ చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు విజయ్ కుమార్ నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించడం విశేషం. అనంతరం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి ఏడవ రోజున అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చారు. భక్తాదులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రంగం ఆది, కమిటీ సభ్యులు ఎం లక్ష్మి నరసింహులు, అన్నం మల్లి, గజేంద్ర, పోలా నారాయణస్వామి, పెద్దకోట్ల శీన, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోండి



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో అర్హత కలిగిన 9,10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న బీసి, ఈబీసి, సంచార జాతుల కులాలకు చెందిన విద్యార్థులు పి.యం. యశస్వి ఉపకార వేతనాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్.నిర్మలా జ్యోతి తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు 9,10వ తరగతుల విధ్యార్థులకు అక్టోబర్ 15వ తేదీ లోపు, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు అక్టోబర్ 30 తేదీ లోపు అన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల వార్షికా దాయం రూ.2.50లక్షలు మించరాదన్నారు. పూర్తి వివరాలకు https:// scholarships.gov.in వెబ్ సైట్‌ను సందర్శించాలన్నారు, ఈ అవకాశాన్ని జిల్లాలోని బి.సి. ఈబిసి. సంచారజాతుల కులాలకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంకోసమే ఆర్ట్ ఫెస్టివల్



నల్లమాడ, మేజర్ న్యూస్ : చిన్నపిల్లల దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నల్లమాడ లో ఆర్ డి టి ఏరియా కార్యాలయంలో ఏరియా లెవెల్ ఆర్ట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఏటీఎల్ వన్నూరు స్వామి అధ్యక్షతన నిర్వహించారు. నల్లమాడ, ఓబులదేవ చెరువు మండలాల నుంచి విద్యార్థులు 40 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లమాడ విద్యాశాఖ అధికారి వేమ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భం గానే విద్యార్థులకు రంగోలి పిక్చర్ పెయింటింగ్ న్యాచురల్ కోలాజీ పేపర్ కటింగ్ హ్యాండ్ రైటింగ్ తదితరాలను నిర్వహించినట్లు తెలి పారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యా ర్థిని, విద్యార్థులకు నవంబర్ 14న అనంతపురంలో జరిగే చిల్డ్రన్స్ డే కార్యక్రమం భాగంగా వీరు పాల్గొ నను న్నట్లు తెలిపారు. ఈ ఆర్ట్ ఫెస్టివల్ కార్య క్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థు లకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు వేసిన వివిధ రకాల ఆకృ తులను ఎంపిక చేయడానికి ఉపా ధ్యాయులు న్యాయ న నిర్ణయేతలుగా వ్యవహరించినట్లు తెలిపారు. టీచర్ రవీంద్రారెడ్డి, సుగుణమ్మ, సీఈవోలు శ్రీనివా సులు, నరసింహులు రాజశేఖర్, కుల్లా యమ్మ, గంగప్ప, విద్యార్థులు ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టుకు కదిరి విద్యార్థి ఎంపిక



కదిరి, మేజర్ న్యూస్ : గుంటూరులో నేటి నుంచి జరగనున్న అంతర జిల్లాల అండర్ 14 క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న ఉమ్మడి జిల్లాల అనంత పురం జట్టుకు కదిరి క్రీడాకారులు రోహిత్, భువన్ లు ఎంపిక అయినట్లు కోచ్ నజీర్ తెలిపారు. జిల్లా క్రికెట్ సంఘం నిర్వహించిన ఎంపిక పోటీలలో భువన్ వరుస అర్థ శతకాలు, రోహిత్ ( 44,71,41,) నిలకడగా రాణించి ఎంపికయ్యారు. భువన్ సాధన ఉన్నత పాఠశాల , రోహిత్ వాల్మీకి ఉన్నత పాఠ శాల విద్యార్థులు.వీరి ఎంపిక పట్ల కదిరి మండలం క్రికెట్ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్ పవన్ కుమార్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, సభ్యులు, ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ, పోటీ లలో విశేష ప్రతిభ కనబరచాలని ఆశీ స్సులు అందచేశారు.

# ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు రెండో రోజు ఎంపీడీవో పోలప్ప అధ్యక్షతన




శిక్షణ కార్యక్రమం కొనసాగించారు. ఎంపీడీవో పోలప్ప మాట్లాడుతూ రెండో రోజు సభ్యులకు గ్రామపంచాయతీ పరిపాలన, గ్రామపంచాయతీ నందు జరిగే కార్యక్రమాలను వివరించారు. ఇంకా పంచాయతీల పరిధిలో జరిగే అభివృద్ధి పనులు ప్రాణాళికలపై సైతం వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్పతో పాటు విస్తరణాధికారి డి అంజనప్ప, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూలీలు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో




**కదిరి, మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్క కూలి సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పోలప్ప కూలీలకు సూచించారు. బుధవారం కదిరి రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి పంచాయతీ పరిధిలోని ఎర్రదొడ్డి తండా నందు కూలీలు చేస్తున్న ఉపాధి పనులను ఎంపీడీవో పరిశీలించారు. పద్దంలో భాగంగా ఎస్టీ వర్క్ ని ఎంపీడీవో సందర్శించారు. ఈ పథకం ద్వారా ప్రతికూలి లబ్ధి పొందాలని సూచించారు. ప్రధానంగా కూలీలకు ఆర్థికంగా ఆదుకోవాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్నట్లు కూలీలకు వివరించారు. పనుల వద్ద కూలీలకు తీసుకోవలసిన జాగ్రత్తలను సైతం ఎంపీడీవో తెలియజేశారు. సందర్భంగా నే కూలీలకు సంబంధించిన మాస్టర్లను ఎంపీడీవో పరిశీలించారు. ప్రతికూలికి కూలికి గిట్టుబాటు అయ్యేలా పనులు చేసుకోవాలని సూచించారు. ఏమైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడతానని ఎంపీడీవో కూలీలతో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప వెంట ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

# ఆర్డిటి కార్యాలయంలో ఆర్ట్ ఫెస్టివల్



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని మొ టుకుపల్లి ఆర్డిటి కార్యాలయం నందు బుధవారం ఆర్ట్ ఫెస్టివల్ 2024 ఏరియా టీం లీడర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. తనకల్లు, నల్లచెరువు మండలాల గ్రామాల్లో ఐదో తరగతి చదువుతున్న పిల్లలకి నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా ఈరోజు హార్ట్ ఫెస్టివల్ ను రీజినల్ డైరెక్టర్ శాంత పూజా కార్యక్రమం ద్వారా నిర్వహిం చారు. రీజనల్ డైరెక్టర్ మాట్లాడుతూ తమ తమ ప్రతిభను బాగా కనపరచడానికి రంగోలి ప్లే మోడల్, మిక్సర్ పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్, నేచురల్ కాలేజ్ ఒరిగామి హార్డ్ వర్క్ ను నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలు అందరూ ఉదయం నుండి రెండు గంటల వరకు వారి ఈవెంట్లో పాల్గొని మొదటి బహుమతి అందుకున్న విద్యా ర్థులు రంగోలి ఈవెంట్లో గేమే నాయక తాండ విద్యార్థి జోష్ణ బాయి, గజాఖాన్ పల్లి క్లైమోడల్ తేజస్ నాలుగో తరగతి, ఒరిగామి ఈవెంట్లో మనోజ్ఞ మూడో తరగతి గజ్జ ఖాన్ పల్లి, పిక్చర్ పెయిం టింగ్ రిషిత నాలుగో తరగతి గొల్లవారి పల్లి గ్రామం, హ్యాండ్ రైటింగ్ వసంత కుమార్ నాయక్ మోదలకుంటతండా గ్రామం నేచురల్ కొలేజ్ అనుష్క నాలుగో తరగతి, చిన్నపల్లి గ్రామం వీరందరూ మొదటి బహుమతి అందుకున్నారని తెలిపారు. సెంట్రల్ లెవెల్ లో బాలల దినోత్సవం సందర్భం గా నవంబర్ 14 వ తారీకు జరుగు తుందని ఈ విద్యార్థులు ప్రాక్టీస్ అవుతూ ప్రతిభను కనపరుస్తారు. ఈ కార్యక్రమానికి తల్లి దండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు కమిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

# యోగ పోటీల్లో శాంతి ఆనంద్ ఆణిముత్యాలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి కి సంబంధించిన సబ్ ఆర్టిస్టిక ఫెయిర్ విభాగంలోని యోగా ఆసనాల పోటీలలో స్థానిక శాంతి ఆనంద్ పాఠశాల విద్యార్థులు ఎస్ అఖిల్ (ఏడవ తరగతి), కార్తికేయ ( ఏడవ తరగతి) రాష్ట్రంలో రెండో స్థానంలో గెలుపొందారు. త్వరలో జరగబోయే జాతీయ స్థాయికి ఎంపిక య్యారు. సీనియర్స్ విభాగంలో శాంతి ఆనంద్ పాఠశాల ఉపాధ్యాయురాలు బొగ్గు ప్రభావతి, రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం దక్కించు కున్నారు. ముదిగుబ్బ మండల సిఐ శ్యామ్ రావు మాట్లాడుతూ యోగా ఆధునిక యు గంలో అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని ప్రతి మారు మూల గ్రామాన్ని కూడా యోగ ప్రాముఖ్యతను చేరిందని తెలియజేశారు. శారీరక ఆరోగ్యమేగాక మానసికంగా కూడా దృఢంగా చేస్తుందని వివరించారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులను జి. సురేంద్ర, జి మహీధర్ ,యు. షాకీర్ ఎం. కార్తికేయ, బి తేజస్విని డి మేఘన, పి. తేజస్విని, యోగ ఉపాధ్యాయులైనటువంటి బొగ్గు ప్రభా వతిని, సిఐ శ్యాంబుల్ రావు, ఎంఈఓ రమణప్ప, యూని యన్ బ్యాంక్ అసి స్టెంట్ మేనేజర్ చంద్ర కళ, మండల వైద్యాధికారిని నిఖిత చేతుల మీదుగా విద్యార్థులను సన్మా నించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వారు శాంతి ఆనంద ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ తుమ్మల చంద్రమోహన్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బొగ్గు రాజశేఖర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# గర్భిణులకు పౌష్టికాహారం



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే ఆరోగ్య పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ శరన్నవరాత్రుల సందర్భంగా ఆరోగ్య కేంద్రం లో బుధవారం దాదాపు 75 మంది గర్భిణీ మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా మేము అందజేస్తున్న పౌష్టికాహారం ఎలా ఉందని, అదేవిధంగా వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, రమానందన్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రానున్న ఆర్థిక సంవ త్సరంలో గ్రామాలలో చేపట్టేవాల్సిన అభి వృద్ధి పనులు, మౌలిక వసతులు కల్పన, పంచాయతీ పరి పాలన, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై బుధవారం పంచా యతీ ఉప సర్పం చులకు, వార్డు మెంబర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్య అవసరాలను గుర్తిం చడం వాటి ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలు, పంచాయతీ పరిపాలనలో సర్పంచులకు అధికారులకు సహకరించడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్, ఈ ఓ ఆర్ డి దివాకర్, ముదిగుబ్బ పంచాయతీ సెక్రటరీ మంజుల, అన్ని పంచాయతీలకు చెందిన కార్యద ర్శులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# ఉరవకొండ వైద్యశాలలో ఇష్టారాజ్యం

## – చోద్యం చూస్తున్న వైద్యాధికారులు – పట్టించుకోని అధికార యంత్రాంగం




•**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉరవకొండ వైద్యశాలలో ఇస్తారాజ్యంగా విధులు నిర్వహిస్తూ సిబ్బంది వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వహించాల్సిన ఓ సెక్యూరిటీ సిబ్బంది తనకు సంబంధించిన వాహనాన్ని ఏకంగా మందులు ఇచ్చే గది ఎదురుగా పెట్టి రోగులకు వారి సహాయకులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అదేవిధంగా ఆసుపత్రి పరిధిలో తరచూ దొంగతనాలు జరుగుతున్న వైద్యాధికారులు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉరవకొండ ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న అనేక దొంగతనాలకు సంబంధించి సూత్రధారులుగా అక్కడ విధులు నిర్వహించే వారే అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సంబంధించిన వాహనాలపై తీవ్ర నిర్లక్ష్యం, సీసీ కెమెరాల పనితనం అంతంత మాత్రంగానే ఉండడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. ఎటు చూసినా వారి ఇష్టానుసారమైన వ్యవహారంతో రోగులు వారి సహాయకులు సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. వారిపై పర్యవేక్షించాల్సిన అధికారులు వారికి




తొత్తులుగా మారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది సాధారణ సిబ్బందిగా వ్యవహరిస్తూ అనేక కార్యకలాపాలలో వారి జోక్యం కూడా అధికం అయిందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## దళిత విలేకరి వార్త రాస్తే...

# అగ్రవర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ జయప్రకాష్

**– ఇలా ఉంటే ఐక్యత ఎలా అని ప్రశ్నిస్తున్న ఎస్సీ ఎస్టీ మేధావి వర్గాలు**

అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ : రియల్ ఎస్టేట్ దందాలో ఆక్రమణల పర్వంలో రాటుదేలిపోయిన రాయల్ మధు అక్రమాలను వెలికితీస్తూ మాయల్ మధు శీర్షికన దళిత విలేఖరి అయిన అనంతపురం టౌన్ రిపోర్టర్ సుబ్బరాయుడు కథనాలు రాశాడు. రాయల్ మధుకు సంబంధించిన ఆధారాల విషయంలో మధు వివరణ తీసుకునేందుకు ఫోన్ ద్వారా పలుసార్లు సంప్రదించాడు. అయితే మధు దళిత విలేకరి సుబ్బరాయుడు పట్ల వ్యంగంగా మాట్లాడాడు. అయినప్పటికీ పత్రిక ప్రమాణాలను పాటిస్తూ... ఆధారాలతో కథనాలు ప్రచురించడం జరిగింది. అయితే మాయల్ మధు తాను సర్వోత్తముడునని కలరింగ్ ఇచ్చుకునే క్రమంలో ప్రెస్ మీట్ నిర్వహించాడు. ఈ ప్రెస్ మీట్ లో అగ్రవర్ణాలకు చెందిన మధు పక్కన ఎమ్మార్పీఎస్ నాయకులు జయ ప్రకాష్, అశోక్ కూర్చున్నారు. దళిత విలేఖరికి అండగా నిలవాల్సిన దళిత సంఘాల నాయకులు ఇలా అగ్రవర్ణాలు పైపెచ్చు భూ దందాలో ఎంతోమంది బాధితుల ఉసురుపోసుకున్న వ్యక్తి నిర్వహించిన ప్రెస్ మీట్ లో కూర్చోవడం పట్ల దళిత గిరిజన మేధావి వర్గాలు ఆక్షేపిస్తున్నాయి. దళిత



విలేకరి సుబ్బరాయుడు కు తాము అండగా నిలుస్తామని దళిత సంఘాల నాయకులు ముందుకొస్తూనే.. జయ ప్రకాష్ వ్యవహార శైలిని తీవ్రంగా తప్పుపట్టారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలను

# కొనసాగించాలి – ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణ డీఎస్పీ కొత్తగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ బుదవారం జిల్లా ఎస్పీ వి.రత్న ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన బాధ్యతలు చేపట్టిన వెంటనే, విజయ్ కుమార్ ఎస్పీ వారి కార్యాలయంలో పూల మొక్కను అందజేయడంతో, శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా, ఎస్పీ పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను మరింత పటిష్ఠంగా కాపాడటానికి, అలాగే అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునే విధంగా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ కు చూచించారు. ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించడంలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ చెప్పారు. అలాగే, స్థానికంగా వాణిజ్య కార్యకలాపాలు, వాహన రవాణా, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి కూడా సుదీర్ఘ నిఘా పెట్టాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలు పోలీసులపై నమ్మకం పెంపొందించేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకోవాలని నూతన డీఎస్పీ విజయ్ కుమార్ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.




## గ్రామాల్ని అభివృద్ధిపరిచే విధంగా

# కూటమి అడుగులు

### – ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

బుక్కరాయసముద్రం (నార్పల )మేజర్ న్యూస్ : నార్పల మండల పరిధిలోని పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా కూతలేరు వంక ఎస్సీ కాలనీ, సుల్తాన్ పేటా ఇందిరమ్మ కాలనీ యందు 36.75 లక్షల రూపాయల తో నిర్మించే సిసి రోడ్ల కొరకు నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శిలాఫలకమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం చాలా సంతోషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, సర్పంచ్లు పాల్గొన్నారు.



## ఈనెల 14 నుంచి 19 వరకు

# పల్లె పండుగ వారోత్సవాలు..



పుట్టపర్తి మేజర్ న్యూస్: సమగ్ర గ్రామీణ అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 19 వరకు పుట్టపర్తి నియోజక వర్గంలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్టు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో రూ.20 కోట్లతో అన్ని పంచాయ తీల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ ,కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేయను న్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈనెల 14న ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ,అధికారులతో కలసి భూమి పూజ చేస్తారు. 14న కొత్త చెరువు మండలంలోని కొత్త చెరువు, లోచర్ల పంచాయతీలలో,15 న పుట్టపర్తి మండలం లోని కప్పల బండ ,జగరాజుపల్లి, వెంకటగారి పల్లి, పెడబల్లి పంచాయతీల్లో,16న బుక్కపట్నం మండలం లోని బుక్కపట్నం బుచ్చయ్య గారి పల్లి, సిద్దరాంపురం పంచాయతీల లో,17 న నల్లమాడ మండలం లోని నల్లమాడ పంచాయతీలో,18 న ఓడి చెరువు మండలం లోని ఓడి చెరువు ,సున్నంపల్లి పంచాయతీల్లో 19న ,ఆమడగూరు మండలం లోని ఆమడగూరు, గుండువారిపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.

## కేజీబీవీలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండువారిపల్లి సమీపంలో ఉన్న కే.జీ.బీ.వీ కేటగిరి-4 బోధనేతర సిబ్బంది ఉద్యోగాలైన రెండు సహాయ వంటమనిషి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం మండల విద్యాధికారి జిలాన్ భాషా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ జిలాన్ భాష మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయుటకు స్థానిక మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయసు 1.07.2024 నాటికి 18 సంవత్సరాల నుండి 42 సంవత్సరాలలోపు వయసు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూస్ మహిళలకు 47 సంవత్సరాలు వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దివ్యాంగ మహిళలకు 52 సంవ త్సరాలు వయసు ఉండవచ్చునని,ఎక్స్ సర్వీస్ ఉమెన్ అయితే 45 సంవత్స రాల వయసు ఉండవచ్చునని, దరఖాస్తులు 15 వతేది సాయంత్రం నాలుగు గంటల వరకు మం డల విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

## బంగారు పతకాల హీనా ఫైజా



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బుధవారం సాయంత్రం పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా నగరంలోని పాతూరుకు చెందిన హీనా ఫైజా అత్యంత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలను సాధించింది. ఈ సందర్భంగా చిన్నారిని ప్రతి ఒక్కరూ ఆమె ప్రతిభను కొనియాడారు. జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. నేడు క్రీడాకారులు అత్యంత ప్రతిభతో అత్యుత్తమ క్రీడా కారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

## నగరంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు ప్రారంభించండి

### - నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో పలు ప్రాంతాల్లో రోడ్లు గుంతలు పడ్డాయని త్వరితగతిన రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో మేయర్ మహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య ,కోగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి అనంతపురం నగరంలోని టవర్ క్లాక్, ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, తిలక్ రోడ్డు, ఉమా నగర్ తదితర ప్రాంతాల్లోపర్యటించారు. ఈ సందర్భంగా ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్ లను ప్యాచ్ వర్క్ చేయడానికి వెంటనే అంచనాలు తయారు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు మేయర్ సూచించారు. అదే విధంగా అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు అభూసాలేహా ,కమల్ భూషణ్ ,ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణ పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి రూపంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు



**అమడుగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆరోరోజు బుధవారం లక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తమ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. భక్తులకు కొంగు బంగారమై విరాజుల్లే శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసా దులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోను కలిసిన జన విజ్ఞాన వేదిక ప్రతినిధి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బివి రవి ప్రసాద్ మండల వ్యాప్తంగా ప్రజల మన్ననలు పొంది ఉత్తమ అధికారిగా రాణించగలరని భావిస్తున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి గుగ్గిళ్ళ అమరేశ్వర్ ఆకాంక్షించారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో రవి ప్రసాద్ ను విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిళ్ళ అమరేశ్వర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అమరేశ్వర్ మాట్లాడుతూ గతంలో ఎంపీడీవో రవి ప్రసాద్ స్థానిక మండల పరిషత్ లో నిధులు నిర్వర్తించినట్లు గుర్తు చేశారు. తాను మండల రిసోర్స్ పర్సన్ గాను, ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో స్టేట్ రిసోర్స్ యూత్ సభ్యులుగా పని చేసినప్పుడు రవి ప్రసాద్ అందించిన సహాయ సహకారాలు గర్వనీయమని తెలిపారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తించుకుని ఎంపీడీవో రవి ప్రసాద్ ను సన్మానించడం తన వంతు బాధ్యతగా అమరేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ జయప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

## లవ్ రెడ్డి టీజర్ ప్రారంభం




కదిరి, మేజర్ న్యూస్: కదిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి చేతుల బుధవారం లవ్ రెడ్డి టీచర్ ను చిత్ర బృందంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 18వ తేదీన లవ్ రెడ్డి చిత్రం కదిరి ప్రాంత బృందంతో చిత్రీక రించడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఆదరిం చాలని ఈ సందర్భం గా తెలియజేశారు. టీజర్ ఎంతో అద్భు తంగా ఉన్నదని, ఒక మంచి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన చిత్ర బృందాన్ని అభినందిం చారు.

## సరస్వతి దేవి అలంకారములో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో కొండ దిగువున వెలసిన ఊరగాద్రి చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వయుజ సప్తమి ఏడో రోజు బుధవారం సరస్వతి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారిని విశేషంగా అలంకరించి సరస్వతీ రూపంలో కొలువు తీర్చారు. చౌడేశ్వరి దేవి అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి సరస్వతి దేవి రూపంలో కొలువుదీర్చారు. అనంతరం అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. తదుపరి భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. దేవాంగుల కులదైవం ఉరగాద్రి చౌడేశ్వరి దేవిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని, ఆమె ఆశీర్వచనం తీసుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఊరగాద్రి చౌడేశ్వరి దేవాలయం రంగురంగుల విద్యుత్ దీప అలంకరణతో నూతన శోభను సంతరించుకుంది. పట్టణంలోని శ్రీ జగదీశ్వరి దేవి ఆలయం, పదవ వార్డు, భద్రప్ప బావి వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని కాలసముద్రం గ్రామ సచివాలయాన్ని బుధవారం ఎంపీడీవో పోలప్ప ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయంలోని ఉద్యోగుల హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ను పరిశీలించడం జరిగింది. సచివాలయ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్యాలయంలో కొందరు ఉండగా, మిగిలినవారు ఎక్కడికి వెళ్లారని కార్యదర్శిని ప్రశ్నించారు. సర్వేయర్ మూమెంట్ రిజిస్టర్ లో బుధవారం ఏ ప్రాంతానికి విధులపై వెళ్తున్న సంబంధిత విషయాన్ని నమోదు చేసుకోవడంపై సర్వేయర్ కు వెంటనే మేము ఇవ్వాలని కార్యదర్శి ఆదేశించారు. గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజలకు సత్వర సేవలందించాలని, ఆపై ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావా లని సిబ్బందికి ఆదేశించారు. విధులకు సకాలంలో హాజరుకావాలని, ప్రజల నుంచి మీపై సక్రమంగా వివిధ హాజరు కాలేదని ఫిర్యాదులు వస్తే చర్యలు చేపడతామని ఎంపీడీవో హెచ్చరించారు.



## వ్యక్తి వైద్యం కోసం ఆర్థిక చేయూత..



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం నవోదయ కాలనీలో నివాసం ఉంటున్న గంగన్న కుమారుడైన రామంజికి గార్లదిన్నె నుంచి వస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. వెంటనే రామాంజిని అనంతపురము ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించి, వైద్యులు పరిశీలించి తలకు బలమైన గాయం కావడం వల్ల మెదడులో రక్తం గడ్డ కట్టి కోమాలోకి వెళ్ళాడు. వైద్యం కోసం కర్నూలుకు గాని బెంగుళూరు కానీ తీసుకొని వెళ్లాలని సూచించారు. వైద్యానికి రెండు లక్షల నుంచి మూడు లక్షల దాకా ఖర్చవుతాయని తెలియజేయడంతో ఆర్థిక సమస్యతో బాధపడుతూ వారు ఆర్థిక చేయూత కోసం అనంత స్వచ్ఛంద సంస్థల సహకారం కోరారు. స్పందించిన అనంత స్వచ్ఛంద సంస్థలు - దాతల సహాయ సహకారాలతో సేకరించిన రూ.50,150లును రూపాయలు బాధితుడికి అందచేశారు.ఈ కార్యక్రమంలో అనంత స్వచ్ఛంద సభ్యులైన లాల్ బాషా, బాలకృష్ణ , చంద్ర శేఖర్, నిరంజన్, శ్రీదేవి , సుజాత , పవన్, షకీల్, మణి పాల్గొన్నారు.

## తప్పిపోయిన సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థి ఆచూకి లభ్యం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గుత్తి పట్టణంలోని సాంఘి సంక్షేమ శాఖ బాలుర ప్రీ మెట్రిక్ హాస్టల్ నుండి తప్పిపోయిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వెన్నపూస గోవర్ధన్‌రెడ్డి అచూకి బుధవారం లభ్యమైనట్లు సమాచారం. విద్యార్థి వెన్నపూస గోవర్ధన్‌రెడ్డి అనంతపురము రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో ఆ విద్యార్థి తల్లితండ్రులు అక్కడికి చేరుకుని తమ కొడుకును ఇంటికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఆ తర్వాత వారు గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో, హాస్టల్ వార్డెన్‌కు ఫోన్ చేసి తన కుమారుడికి ఇంటికి తీసుకువచ్చినట్లు సమాచారం అందించారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి నుంచే టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

- టీడీపీలో సభ్యత్వం ఉంటే.. అది మా కుటుంబ సభ్యునితో సమానం
- 43వ డివిజన్ లో పండుగ వాతావరణంలో కార్యక్రమం ప్రారంభం
- హాజరైన ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్
- లక్షమందికి తగ్గకుండా సభ్యత్వ నమోదు : ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడాన్ని ఒక గర్వకారణంగా చాలామంది భావిస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా టిడిపి సభ్యత్వం నమోదుకు ఐదు నియోజక వర్గాలను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా బుధవారం ప్రారంభించారు. 43వ డివిజన్ లో సాయిబాబా ఆలయం వద్ద పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. మాజీ కార్పొరేటర్ సరళ, 45,46,47 డివిజన్ల ఇంచార్జులు పి ఎల్ ఎన్ మూర్తి, దలవాయి వెంకటనారాయణ, దలవాయి వెంకటేష్, ఆధ్వర్యంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తోపాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ముందుగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వయంగా సభ్యత్వ నమోదును తీసుకున్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు సభ్యత్వ నమోదు తీసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ చేయని విధంగా సభ్యత్వ నమోదు తీసుకుంటే.. బీమా సౌకర్యాన్నితీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. అది జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు మాత్రమే దక్కుతుందన్నారు. టీడీపీ కార్యకర్త అంటే తమ కుటుంబ సభ్యునిగా చంద్రబాబు, లోకేష్ భావిస్తున్నారన్నారు. 42ఏళ్ల చరిత్ర కల్గిన టీడీపీ దేశంలోనే శక్తివంతమైన పార్టీగా మారిందన్నారు. గతంలో వంద రూపాయలతో సభ్యత్వ నమోదు తీసుకుంటే.. 2లక్షల వరకు బీమా సౌకర్యం ఉండేదన్నారు. కానీ ఇప్పుడు అదే వంద రూపాయలతో సభ్యత్వ నమోదు తీసుకుంటే.. 5లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. కుటుంబ పెద్దలు అనారోగ్యంతో ఉంటే వారి పిల్లల్ని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చదివించే బాధ్యత తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఐదు నియోజకవర్గాలను పైలెట్ ప్రాజెక్టుగా సభ్యత్వ నమోదుకు తీసుకున్నారని.. అందులో అనంతపురంని చేర్చారంటే.. అధిష్టానంకి మనపై ఎంత నమ్మకం ఉందో అర్థమవుతుందన్నారు. అలాంటి నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష మందికి తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయాలన్నారు. నేటి నుంచి సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పని చేయాలన్నారు. పార్టీలో ఉన్న ప్రతి సీనియర్ నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నికల ముందు ఎవరైతే పార్టీ కోసం కష్టపడ్డారో వారందరూ తనకు తెలుసునని.. వారికి కచ్చితంగా తగిన ప్రాధాన్యత భవిష్యత్ లోకల్పిస్తామన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం జిల్లా అంటే తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట అన్నారు. పార్టీకి అనేక సార్లు ఘన విజయాన్ని జిల్లా అందించిందన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు కూడా అభివృద్ధి, సంక్షేమాన్ని సమంగా చూస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని చెప్పుకునేందుకు అలాగే సభ్యత్వ నమోదు తీసుకోవడం అంటే గర్వకారణంగా భావిస్తున్నారన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు.

మరోవైపు పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు పార్టీ పై ఎంతో నమ్మకం ఉంచి.. 14 అసెంబ్లీ, 2పార్లమెంట్ స్థానాల్ని గెలిపించారన్నారు. ఇప్పుడు సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, గాజుల ఆదెన్న, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి సీనియర్ నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, పద్మశాలి డెవలప్మెంట్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహమ్మద్, మైనార్టీ నాయకులు సైఫుద్దీన్, తాజుద్దీన్, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, రాజారావు, మల్లెల దుర్గేష్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచప్ప వెంకటేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు సరిపుటి రమణ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు కొండవీటి భావన, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, కంఠదేవి, నాయిడమ్మ, మహేశ్వరి, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, మణికంఠ బాబు, నరేంద్ర చౌదరి, డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఈడిగ నాగభూషణం, సంగా పవన్, ముస్తాక్, తాటి మధు, కృష్ణం రఘు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఘనంగా రైతు క్షేత్ర దినోత్సవం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌళ్ళపల్లిలో జన జాగృతి సంస్థ అద్వర్యంలో బుధవారం ఘనంగా రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కదిరి ఏడిఏ సత్యనారాయణ హాజరయ్యారు. అయన మాట్లాడుతూ రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం పై శ్రద్ధ చూపాలన్నా రు. తక్కువ పెట్టుబడితో, ఎక్కువ ఆదాయం పొందే విదంగా వ్యవసాయ పద్ధతులు నేర్చుకోవాలన్నారు. రైతులు వేసిన చిరు ధాన్య పంటలు చూసినప్పుడు చాలా ఆనందం కలిగిందన్నా రు. ప్రకృతి వ్యవసాయంతో జన జాగృతి సంస్థ ఆధ్వ ర్యంలో పండిచిన కొర్రలు, సామలు, కిచెన్ గార్డెన్, నవధాన్య ప్లాట్స్ చూసివాటి ప్రాముఖ్య తను రైతులకు వివరించడం జరిగింది. కావున ప్రతి రైతు పురుగుమందులు లేని వ్యవసాయం చేసి అందురూ ఆరోగ్యంగా ఉండాలని అయన ఈ సందర్బంగా రైతులకు తెలియజేసారు. బీడు భూములను సాగు భూములుగా చేయాలన్నారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించు చుకోవాలంటే న్యాచురల్ వ్యవసా య పద్ధతులు అల వాటు చేసుకొంటే మంచి ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ శాస్త్ర వేత్త నరసింహులు, వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, వాసన్ సంస్థ ప్రతినిధి ఉత్తప్ప, కీటక పరిశోధకులు రమేష్ నాయక్, ఆత్మ ప్రతి నిధి మౌనిక,ఎపి మాస్ వాసుదేవరెడ్డి, పశు వైద్యాధికారి విజయ కుమార్ నాయక్, ఎన్. ఆర్ జీ యస్ రషీద్, జనజాగృతి సంస్థ ప్రతినిధులు సీ.ఈ.ఓ. బాలరాం, ప్రాజెక్టు మేనేజర్ రాంప్రసాద్, ఐ. బి. శ్రీనివాసు లురెడ్డి, ఎన్. ఎఫ్. సుప్రియ ,డేట ఎమ్.ఐ.ఎస్.చంద్రమోహసన్, ఫైనాన్స్ ఆఫీసర్ హరికృష్ణ. సి ఆర్ పి. లు శ్రీనాథ్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,గరుడప్ప, రమణ నాయక్ ,హరీష్ నాయక్ , ధరణి ,వి శ్వనాథ్ , వెంకటేష్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.



## హెవీ గూడ్స్ లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

- టిడిపి సీనియర్ నాయకులు ధర్మవరపు మురళీ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము నగర శివారులోని ఆటోనగర్లో హెవీ గూడ్స్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని టీడీపీ సీనియర్ నాయకులు ధర్మవరపు మురళీ ముఖ్య అతిథిగా హాజరై బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ లారీ ఓనర్లలందరు ఐక్యంగా ఉండి ట్రాన్స్‌పోర్ట్‌లో ప్రజలకు, రైతులకు ఇబ్బందులు రాకుండా లారీలు నడుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కనగానపల్లి సీనప్ప,ప్రెసిడెంట్ నీలకంఠం నాయుడు ,ఉపాధ్యక్షులు ఎ.అమర్నాథ్ రెడ్డి ,ఉపాధ్యక్షులు బి నారాయణస్వామి ,ప్రధాన కార్యదర్శి ఎస్ రజాక్ ,ట్రెజరర్ నాగేష్ ,జాయింట్ సెక్రటరీ రామలింగారెడ్డి, ప్రకాష్ నాయుడు ,వన్నూరప్ప ,నారాయణస్వామి ,ఎస్బిఎం ఎస్ శివ,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం టెండర్లలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలి..

- ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మద్యం టెండర్లలో దళిత,గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి డిమాండ్ చేశారు.బుధవారం నగరంలోని ఎక్స్చేంజ్ ఉప కమిషనర్ కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీరామ్ ని కలసి మద్యం టెండర్ల ఎంపికలో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ రంగాలుగా మారుతుండడంతో దళిత,గిరిజనుల్లో నిరుద్యోగతనం పెరిగిపోతోందన్నారు.ప్రభుత్వ ఆధాయవనరుగా పేరుందిన మద్యం టెండర్లు కేవలం బలవంతులు,ధనవంతులే దక్కించుకోవడం పరిపాటిగా మారిందన్నారు.మద్యం వ్యాపారం జోరుగా సాగడానికి మూల కారణం అట్టడుగు వర్గాల ప్రజలేనని అలాంటి వారికి వ్యాపార భాగస్వామ్యం కల్పించకపోవడం సరికాదన్నారు.కులవృత్తులను దోచుకున్నారని దళిత,గిరిజన యువత,ప్రజానీకం జీవనోపాధి కరవై బతుకు లీడిస్తున్నారని వాపోయారు.మద్యం వ్యాపారానికి ఆదాయాన్ని పెంచే మాకు టెండర్లలో ఎందుకు అవకాశం కల్పించరని ప్రశ్నించారు.కొన్ని ప్రాంతాల్లో దళిత,గిరిజనులు మద్యం టెండర్లు వేస్తే విత్డ్రా చేసుకుని హెచ్చరికలు చేయడం మంచిది కాదన్నారు.కల్లుగీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించినట్లే ఎస్సీ,ఎస్టీలకు కూడా కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మద్యం షాపులు తక్కువైన లక్షల్లో టెండర్లు వేయడానికి ముందుకు వచ్చారని ఆంధ్ర రాష్ట్రంలో నాలుగు వేల మద్యం షాపులున్న కేవలం ముపై వేలు లోపులే టెండర్లు వేయడవెనుక అధికార పార్టీ బెదిరింపులే కారణమన్నారు.ప్రజా పరిపాలనకు సంపద సృష్టిస్తామంటే బెదిరించి ప్రజా ఆదాయానికి గండి కొట్టడమేనన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుగుమంచి శ్రీనివాసులు, దొన తిమ్మప్ప, రామకృష్ణ, నారాయణస్వామి, ఈశ్వరయ్య, కదిరప్ప, గోపాల్ పాల్గొన్నారు.



# మాట ఇచ్చాడు.. ఒక్క రోజులోనే నెరవేర్చాడు

## - మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమం ఎఫెక్ట్ - వికలాంగునికి అందిన మూడు చక్రాల సైకిల్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై ప్రశంసలు వినిపిస్తున్నాయి. సమస్యలు విన్న వెంటనే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా సోమవారం కమలానగర్ నుంచి మీ ఇంటికి- మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమయంలో కమలానగర్ లోని డీసీఎంస్ రోడ్డు పరిధిలో ఉంటున్న ఓ దివ్యాంగుని వద్దకు ఎమ్మెల్యే వెళ్లారు. అక్కడ మీకు ఏదైనా సమస్య ఉందా ఆరా తీశారు. నేను వికలాంగుడినని.. నడవలేనని అందుకే మూడు చక్రాల సైకిల్ కావాలని అభ్యర్థించారు. దీంతో రెండు రోజుల్లోపు నీకు సైకిల్ అందుతుందని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ కంటే ఒక్క రోజు ముందే మూడు చక్రాల సైకిల్ ను దివ్యాంగుని ఇంటికి పంపారు. స్థానిక తెలుగుదేశం



పార్టీ నాయకులు దాడి మల్లికార్జున దివ్యాంగుడికి సైకిల్ అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఇలా ఉదయాన్నే ప్రజల్లోకి రావడం.. వాటిపై ఇలా వేగంగా స్పందించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కమలానగర్ లోని డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కారం అవుతున్నాయని కమల నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు దాడి మల్లికార్జున పేర్కొన్నారు.

## తక్కువ వ్యయం అధిక దిగుబడుల సాధనే..

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

### - ఏవో లక్ష్మీ నరసింహ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి చేపట్టాల్సిన చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించడం, అవసరమైన శిక్షణ అందివ్వడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు ఏవో లక్ష్మీనరసింహ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని దొరిగల్లు, అడవి బ్రాహ్మణపల్లిలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించారు. పంట సాగులో నానాటికి పెరుగు తున్న వ్యయం తగ్గించడం, అనువైన పంటలు గుర్తించి సాగు చేయడం ప్రత్యామ్నాయ పంటల సాగువలన కలిగి ఉపయోగాలను వివరించడం, ఆధునిక పనిముట్ల ద్వారా సులభరీతిలో సాగు చేయడం, యాంత్రికరణ, చీడ, పీడలను గుర్తించి తీసుకోవాల్సిన



చర్యల గురించి ఈ సందర్భంగా రైతులకు వివరించారు. రైతాంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలు వివరించారు. ఉచిత పంటల భీమా కౌలు రైతులకు రుణాలు అన్నదాత సుఖీభవ డ్రిప్ ఇరిగేషన్ తది తరాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# నేను నుండి మనం వరకూ.. అద్భుత ప్రయాణం

### - గర్భవతులకు వైద్య పరీక్షలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : నేను నుండి మనం వరకు గర్భవతులు కొనసాగించే ప్రయాణం ఓ అద్భుతమని గర్భం స్త్రీలకు దేవుడిచ్చిన గొప్ప బహుమానం, సంతోష కరమైన అందమైన దశ అని ఈ సమయంలో అన్ని మెలకువలతో ఆరోగ్య జాగ్రత్తలు పాటించినప్పుడే చక్కటి సంతానం పొందడానికి వీలు అవుతుందని వైద్యాధికారి డాక్టర్ భాను ప్రకాష్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో నిర్వహించిన ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం నందు ఆయన పాల్గొంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతుల్లో మొదటి త్రైమాసికంలో గణనీయమైన శారీరక, మానసిక మార్పులు వస్తాయని ఇందుకు అనుగుణంగా ఆహార అలవాట్ల విషయంలో ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం చాలా కీలకంగా పేర్కొన్నారు. సమయానుకూలంగా పోషక, ఖనిజ, పిండి పదార్థములు కలిగిన సమతుల్య ఆహారం అనగా ఆహారంలో మాంసకృతులు, గ్రుడ్డు, పాలు, ఆకుకూరల్లో ఐరన్ ధాతువు, పసుపు- ఆకుపచ్చ కూరగాయలు, ప్రకృతి సిద్ధ డి. విటమిన్ కిరణాల స్వీకరణ మొదలైనవి తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదలలో ఏర్పడే అనిశ్చితులను ఆదిలోనే నివారించవచ్చని సూచించారు. డాక్టర్ కమల్ రోహిత్ మాట్లాడుతూ ప్రమాద సంకేత ఆహార అలవాట్లయిన



నూనె, కొవ్వు పదార్థాలు, పచ్చి మాంసం, ధూమపానం, ఆల్కహాలు మొదలైనవి నివారించుకుంటూ వైద్యులు సూచించే సూచనలు, జాగ్రత్తలు పాటించినప్పుడు ఆరోగ్యకర గర్భధారణ ప్రయాణం సులభంగా, సురక్షితంగా ఉంటుందని తెలిపారు. కార్యక్ర మానికి హాజరైన 51మంది గర్భవతులలో11 మంది హైరిస్క్ వారుగా గుర్తించి ఉచిత స్కానింగ్ సిఫారసు, ప్రత్యేక చికిత్స తో పాటు ఉచిత మందుల పంపిణీ చేశారు. కాగా హాజరైన గర్భవతులు మరియు వారి సహాయకులకు కదిరి రోటరీ క్లబ్ ప్రతిని ధులు నాగేళ్ల రంజిత్, సేగు సాగర్ భోజన వసతి కల్పించారు. ప్రతినెలా ఈ కార్యక్రమంలో వీరి భాగస్వామ్యాన్ని, సేవా నిరతిని అందరూ ప్రశంసిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది దిల్ షాద్, విజయ కుమారి, అరుణ జ్యోతి, శ్రావణి, సుప్రియ, హేమావతి, మనోహర్, శ్రీనివా సులు రెడ్డి, నరేంద్ర, వరలక్ష్మి పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించండి

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో రైతు భవనంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, జిల్లా మత్స్యశాఖ అధికారులతో పాటు పలువురు రైతులు , టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమపు ఫ్లెక్సీలో ప్రోటోకాల్ ప్రకారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఫోటో లేకపోవడంపై టిడిపి గ్రామ కమిటి అధ్యక్షుడు బండి వెంకట నారాయణ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే



బండారు శ్రావణి శ్రీ ఫోటో కానీ కనీసం పేరు కూడా లేకపోవడంతో కార్యక్రమంను రైతులందరు బహిష్కరించినట్లు తెలియజేశారు.

# హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి

## - సాంఘిక సంక్షేమ శాఖ డి.డికి పీడీఎస్‌యూ నాయకుల విజ్ఞప్తి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో వసతి పొందుతూ చదువుతున్న విద్యార్థులపై ఏఎస్‌డబ్ల్యూవోలు,వార్డెన్లు, హాస్టల్ ఉద్యోగులు ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని డి.డి కుష్బు కొతారికి పీడీఎస్‌యూ నాయకులు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గుత్తి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రీ మెట్రిక్ హాస్టల్లోని 9వ తరగతి విద్యార్థి వెన్నపూస గోవర్దన్‌రెడ్డి గత నెల 24న స్కూల్‌కు వెళ్లి తిరిగి హాస్టల్‌కు వెళ్లలేదని, తల్లితండ్రుల చెంతకు చేరలేదన్నారు. దాదాపు 15 రోజులకు పైగా విద్యార్థి అచూకి లభ్యం కాలేదన్నారు. ఏఎస్‌డబ్ల్యూలు, వార్డెన్లు పర్యవేక్షణ లోపంతోనే హాస్టళ్లల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని డి.డికి వివరించారు. విద్యార్థుల భద్రత కోసం, ముఖ్యంగా బాలికల హాస్టల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డి.డిని కోరారు. ఇలాంటివి పునారవృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా వార్డెన్లు, ఏఎస్‌డబ్ల్యూవోలకు గట్టి ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి బండారు శంకర్ ,ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు దావీదు, సాంబ పాల్గొన్నారు.

# పోరాటయోధుడు చేగువేరా

## -57వ వర్ధంతిలో ఏఐవైఎఫ్ నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దోపిడి, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం పోరాడిన అలుపెరగని యోధుడు చెగువేరా అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌కుమర్, సంతోష్‌కుమర్ కొనియాడారు. చేగువేరా 57వ వర్ధంతిని బుధవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత చేగువేరా చిత్రపటానికి ఏఐవైఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమర్, సంతోష్‌కుమర్ మాట్లాడుతూ అర్జెంటీనా రాజధానిలో డాక్టర్ చదువు పూర్తి చేసిన 'చే' గువేరా, తన చుట్టూ పెరుగుతున్న పేదరికం, జరుగుతున్న దోపిడీలను చూసి చలించిపోయి పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు. ఆ తర్వాత దక్షిణ అమెరికాలో పెరుగుతున్న సమస్యలకు సాయుధ ఉద్యమమే మార్గమని నమ్మి ఉద్యమాలు నడిపించారని తెలిపారు. ప్రపంచ యువతకు చెగువేరా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. చెగువేరా స్పూర్తితో నేడు రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం యువత పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ ,అధ్యక్షులు శ్రీనివాస్ ,అశోక్, సుమంత్ ,రియాజ్ ,మస్తాన్ పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో గుండెపోటుతో వ్యక్తి మృతి

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక మండల పరిధిలోని గుర్రంకొండ గ్రామానికి చెందిన రంగనాథ్(46) అనే వ్యక్తి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు రంగనాథ్ ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో గత ఎనిమిది సంవత్సరాల నుంచి విధులు నిర్వహి స్తున్నారని డివిజన్ ఇంచార్జ్ రమేష్ తెలిపారు. ఆయన యధావిధిగా రోజు లాగానే బుధవారం కూడా ఆయన తన గ్రామం నుండి విది నిర్వహణకై అమరాపురానికి బయలుదేరి వెళ్లారనీ, మార్గ మధ్యలో అతనికి ఉన్నట్టుండి గుండెపోటు రావడంతో అక్కడే ఆకస్మికంగా పడిపోయాడనీ. తన తోటి వచ్చినవారు ఆసుపత్రికి హుటా హుటిన తరలించే సమయంలో రంగనాథ్ తుది శ్వాస విడిచారనీ డివిజన్ ఇంచార్జ్ రమేష్ తెలిపారు . మృతుడు రంగనాథ్ కు భార్య, ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. ఈ ఘటనతో గుర్రప్పకొండ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగనాథ ఆకస్మిక మృతి గ్రామానికి తీరనిలోటనీ గ్రామ ప్రజలు తెలిపారు.



# ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులకు భోజన వసతి ఏర్పాటు

యాడికి, మేజర్ న్యూస్ : మండలంలోని యాడికి రాయలచెరువు గ్రామాల ప్రభుత్వ వైద్యశాలల యందు బుధవారం దాతలు డాక్టర్ శివప్రసాద్ రెడ్డి ఏఐజి హాస్పిటల్ హైదరాబాద్, పారిశ్రామికవేత్త సివి రమణారెడ్డి, రంజిత్ కుమార్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు శ్రీరామ్ కుమార్ పరమేష్ అప్పయ్యలు గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జుబేదా వెంకటలక్ష్మి, ప్రసాద్ గౌడ్, సుమతీ దేవి, షబ్బీర్ అహ్మద్, సరోజమ్మ, సాయి లత తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి



**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రం, శిల్పకళానిధి లేపాక్షి మండలంలోని శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజైన బుధవారం దుర్గా దేవి అమ్మ వారు సరస్వతి దేవి అలంకరణ భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ప్రత్యేక చొరవతో ఆలయంలో శరన్నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లు దుర్గా దేవి, వీరభద్రేశ్వర స్వామి లకు ఉదయం నుండి వేద మంత్రాలతో అభిషేకార్చనలు నిర్వహించి వివిధ రకాల పరిమళ పుష్పాలతో దుర్గాదేవికి సరస్వతి దేవి గా అలంకరించి వివిధ రకాలైన పూజా కైంకర్యాలను నిర్వహించారు. అదేవిధంగా ఆలయ సందర్శనకు దేశ విదేశాల నుండి విచ్చేసిన భక్తులకు ఆలయ చైర్మన్ రమా నందన్ అన్నసమర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంగా ఆయనే దగ్గర ఉండి ఆయన మిత్రమండలి సభ్యులు సహకారం తో భక్తులకు అనుకూలంగా ప్రసాదాలు, తాగునీరు అందచేయడం జరిగింది. లేపాక్షి ఆలయం లో ఇంత ఘనంగా శరన్నవ రాత్రుల పూజ కార్యక్ర మాలు స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించి నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ కి ఆలయ సందర్శనకు విచ్చేసి న భక్తులు, గ్రామ పెద్దలు ప్రజలు అభినం దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహ ణాధికారి నరసింహమూర్తి, పురావస్తు శాఖ రాము తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన వద్దిరాల పెద్దమ్మ తల్లి



**యాడికి, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని ఆయా అమ్మవారి ఆలయాల యందు అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాల యందు ఉదయం యాగశాల ప్రవేశము మహాగణపతి పూజ గంగపూజ నవగ్రహ జపములు హెూమం, దేవి అభిషేకం, రుద్రాభిషేకం, సుందరకాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ శతనామ కుంకుమార్చన అమ్మోరు పల్లకి సేవ వేద పారాయణం స్వస్తి పఠనము విశేష హారతులు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదము పంపిణీ చేశారు. యాడికి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు అమ్మవారిని , పెద్దమ్మ తల్లి ఆలయం నందు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. రాయలచెరువు గ్రామం యల్లమ్మ తల్లిని సరస్వతి దేవి అలంకరణలో, పొలిమేర పెద్దమ్మ ఆలయం నందు అమ్మవారిని ప్రత్యేకముగా, రామరాజు పల్లి వద్దిరాల పెద్దమ్మ సరస్వతీమాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. రామరాజు పల్లి వద్దిరాల పెద్దమ్మ ఆలయం నందు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మండల పరిధిలోని ఆయా ఆలయాలలో భక్తులు భక్తిశ్రద్దలతో అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# చందకచెర్ల గ్రామంలో ఘనంగా దసరా ఉత్సవాలు





**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో ప్రసిద్ధి చెందిన గంగమ్మ అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలను గ్రామపెద్దలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం అమ్మవారు ప్రత్యేక అలంకరణతో మహా సరస్వతి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి అలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాల ను అలయ అర్చకులు భక్తాదులకు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా చండీయాగాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు చండీ యాగం నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఈ చండీయాగ కార్యక్రమం చేపట్టామని, ఈ యాగం మూడు రోజులపాటు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు ఆంజనేయులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధమ్మ ఆంజనేయులు, గ్రామ పెద్దలు , నరసింహారెడ్డి, కిష్టప్ప, కృష్ణారెడ్డి, రామకృష్ణప్ప, వెంకటాద్రి, రంగస్వామి,అశోక్, దివాకర్, భక్తాదులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం యశస్వి ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

## – జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురము జిల్లాలో 9,10, ఇంటర్మీడియెట్ చదువుతున్న ఓబీసీ,ఈబీసీ, డీఎన్టి విద్యార్థులకు పీఎం యశస్వి పథకం కింద ఉపకార వేతనాల మంజూరు కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌ కోసం ధరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థుల తల్లితండ్రులు వార్షిక కోసం రూ.2.50 లక్షలు మించకుండా ఉండాలన్నారు. 9వ తరగతి విద్యార్థులకు 8వ తరగతి మార్కులు ఆధారంగా, 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు సంవత్సరానికి రూ.75,000, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు 10వ తరగతిలో మార్కులు ఆధారంగా, ఇంటర్మీడియెట్, మొదటి,రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రూ.1,25,000 లక్షలు వరకు ప్రభుత్వం ఉపకారం వేతనం ఇస్తుందని తెలిపారు.విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవడానికి హెచ్‌టిటిపిఎస్://స్కాలర్‌షిప్.జీవోవి.ఇన్ /, స్కాలర్‌షిప్‌ఎలిజిబులిటి/ లింక్‌లో పాఠశాలలు, కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులతో ధరఖాస్తులు చేసుకోవాలని డి.డి తెలిపారు.

# అన్ని కేసులపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలి – ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా డిసిఆర్బి శాఖలో సిబ్బంది అన్ని కేసులపై అవగాహన పెంచుకొని పనిచేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డి సి.ఆర్.బి లోని అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్రైమ్ కేసులు ఎస్సీ ఎస్టీ, లోకయుక్త, రౌడీషీటర్స్, చోరీలు, బోర్డర్ పోలీస్ స్టేషన్లో, జరిగే క్రైమ్స్, క్రిమినల్స్, ఫ్యాక్షన్ గ్రామాల అన్నిటి పైన ఎస్పీ సమీక్షించారు. జిల్లాలో జరిగే నేరాలపై ముందస్తుగా సిబ్బంది తెలుసుకునే అన్ని పోలీస్ స్టేషన్లలోని ఆయా సిబ్బందికి సమాచారం చేరవేయడం నేరాలు నియంత్రించడం జరుగుతుందన్నారు. ప్రధాన కేసులు అన్నిటి పైన దృష్టి పెట్టాలని ముందస్తు టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలో క్షుణంగా తెలుసుకోవాలని వారి యొక్క సమస్యలును అడిగి తెలుసుకున్నారు. అందరూ ఒక టీం వర్క్ గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి సి ఆర్ బి, సి ఐ శ్రీనివాసులు, ఐటీ కోర్ టీం సిబ్బంది సుదర్శన్ రెడ్డి, డి సి ఆర్ బి సిబ్బంది పాల్గొన్నారు.

# సికిందర్‌షా హొజీవలి బాబా ఉరుసుకు తరలిరండి

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం సికిందర్ షా హొజీవలి బాబా రహమతుల్లా అలైహి ఉరుసు కార్యక్రమం బుధవారం తెల్లవారుజామున నుండి ప్రారంభమవుతున్నట్లు దర్గా కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివారి గంధం బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు గురువారం రాత్రి తొమ్మిది గంటలకు ఖవ్వాలి, శుక్రవారం షంషేర్ ఉరుసు మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆస్థాన ఏ సికిందర్ దర్గా గులామి కమిటీ తెలిపింది. గురువారం రాత్రి బెంగళూరు వారి పైసల్ అలీ వారసీ ఖవ్వాలి పార్టీ, అస్లాం సాదిక్ ఖవ్వాలి పార్టీ తాడిపత్రి వారికి గొప్ప ఖవ్వాలి పోటీ కార్యక్రమము నిర్వహించనున్నట్లు మండల పరిధి స్వామి వారి భక్తులు ఉరుసు మహోత్సవములో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉపకరణముల కోసం విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని వివిధ కేటగిరిలోని విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణములలు ల్యాప్ టాప్స్, టచ్‌ఫోన్స్, మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, అందుల చేతికర్రలు, వినికిడు యంత్రములు కోసం, వయోవృద్దుల కు వీల్‌చైర్లు, వినికిడి యంత్రములు, చేతికర్రలు మంజూరు కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా,వయోవృద్దుల సంక్షేమ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.అబ్దుల్ రసూల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపకరణముల కోసం కావాల్సిన విభిన్న ప్రతిభావంతులు ఇంటర్‌నెట్ సెంటర్ లేదా దగ్గరలోని సచివాలయాలల్లో హెచ్‌టిటిపిఎస్//ఏపీడిఏఎస్సీఏపీ.ఏపి.జీవోవి.ఇన్‌లో సదరము వైద్యదృవ పత్రం, ఆధాయ ధృవపత్రం, తెలుపు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణపత్రం, వికలాంగత్వం కనపడేటట్లు పూర్తి ఫోటోలు (పాస్‌పోర్టు సైజు)లో ధరఖాస్తు చేసుకుని, ఆ ధరఖాస్తును ప్రింట్ తీసుకుని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా,వయోవృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయంలో అందచేయాలని ఏడి అబ్దుల్ రసూల్ తెలియజేశారు.

# మందకృష్ణ అరెస్టు అప్రజాస్వామికం

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని నిరసన పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీనియర్ దళిత నాయకులు బీసీఆర్ దాస్ గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతించి అందరికంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేయడంపై మందకృష్ణ ప్రజాస్వామ్య బద్దంగా నిరసన తెలిపితే అరెస్టు చేయించడం సరైంది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో వెంటనే అమలు చేసి హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని బీసీఆర్ దాస్ డిమాండ్ చేశారు.

# మట్కా నిర్వాహకుడు అరెస్ట్ – నగదు స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణ పోలీసులు మట్కా నిర్వాహకుని బుధవారం అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు పట్టణంలోని శ్రీనివాసపురంలో మట్కా నిర్వహిస్తున్న దూదేకుల సిద్దిక్ భాష అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే అతని వద్ద నుంచి 25,230 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుపట్టణ సిఐ సాయిప్రసాద్ తెలిపారు.

## మండలంలో ప్రతి పంచాయతీ బలోపేతానికి కృషి చేయండి

### ఎంపీడీవో రవి ప్రసాద్ ను కలిసిన తెదేపా నాయకులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో ప్రతి పంచాయతీ అభివృద్ధికి, మండల ప్రజల కనీస వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేయాలని తెదేపా మండల కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మాజీ ఎంపీటీసీ సి. సుంకన్న, పల్లా నరసింహులు, ఈడిగ జగదీష్, తాజుద్దీన్ అన్నారు. తెదేపా మండల కన్వీనర్ ఎన్. విజయ భాస్కర్ ఆధ్వర్యంలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి ప్రసాద్‌ను పార్టీ శ్రేణులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఎంపీడీవో ను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను మండల వ్యాప్తంగా విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం తనకుందని, రాష్ట్ర ఆర్థిక మంత్రి, పయ్యావుల కేశవ్, ఆయన



సోదరులు పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సలహాలు, సూచనలతో మండలం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని, తమ అందరి తోడ్పాటుతో మండల ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు.



## నూతన ఎంపిడిఓ, ఈఓఆర్డిలను సన్మానించిన సర్పంచులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నూతన ఎంపిడిఓ టి. లక్ష్మీనారాయణ, ఈవోఆర్డిగా వై. నాగేశ్వర శాస్త్రి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బెలుగుప్ప, ఆవులన్న, కాలువపల్లి, దుద్దేకుంట, యలగల వంక, రామసాగరం, విరుపాపల్లి, జీడిపల్లి, యలగల వంక, యలగల వంక తండా సర్పంచులు సాలి భాయి, రామ్మోహన్ నాయుడు, ఎండి పెద్దన్న, వెంకట నాయుడు, ఉమాపతి, రత్నమ్మ, రామకృష్ణమ్మ, నాగవేణి, శోభబాయి కలిసి బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టి లక్ష్మీనారాయణను, ఈఓఆర్‌డి నాగేశ్వర శాస్త్రినీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులను సర్పంచులు పరిచయం చేసుకొని గ్రామ సమస్యలను అధికారులకు తెలిపారు. ఏమైనా పంచాయతీలలో సమస్యలు ఉంటే పంచాయతీ సెక్రెటరీ, ఆధ్వర్యంలో సమస్యలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, వంశి తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపిడిఓ, ఈఓఆర్‌డిలను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నూతన ఎంపీడీవోగా టి. లక్ష్మీనారాయణ మరియు ఈఓఆర్ డి వై నాగేశ్వర శాస్త్రి పదవీ బాధ్యతలు చేపట్టారు విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఎర్రగుడి దబ్బర లక్ష్మీనారాయణ, మనోహర, ఎర్రి స్వామి, బెలుగుప్ప బాలాజీ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో మరియు ఈఓఆర్‌డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. స్పందించిన అధికారులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు రక్తహీనత నిర్మూలనకు పోషక విలువలతో కూడిన తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తరచూ ఆహారంగా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సిహెచ్ఓ నాగ రంగయ్య గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. గర్భవతులు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని తెలుసుకొని బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని , ఇలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని గుర్తు చేశారు. ఇలాంటివి ప్రోత్సహించినా, చేసినా, చేయించుకున్నా అలాంటి వారికి జైలు శిక్ష తో పాటు జరిమానా తప్పదని హెచ్చరించారు. తరచూ గ్రామాల్లో తమ పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళు చేస్తున్నారని, బాల్య వివాహాలు చట్టం ప్రకారం నేరమని తెలిపారు. బాల్యవివాహాలతో చిన్న వయసులోనే గర్భం దాల్చి వారు తీవ్ర అనారోగ్యానికి బాధితులు అవుతారని చెప్పారు. ప్రధానమంత్రి సురక్షిత కార్యక్రమానికి హాజరైన 31 మంది గర్భవతులకు డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





## వార్డు సభ్యులకు, వైస్ సర్పంచులకు గ్రామపంచాయతీ పరిపాలన చట్టాల గురించి శిక్షణ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం నందు 9వ తేదీ బుధవారం 10వ తేదీ గురువారం రెండు రోజులపాటు వైస్ సర్పంచులకు పంచాయతీ వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు మరియు వైస్ సర్పంచులకు గ్రామపంచాయతీ యొక్క పరిపాలన ,పంచాయతీ రాజ్ చట్టం నిబంధనలు, తదితర విషయాల గురించి రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పంచాయితీ పరిపాలన అభివృద్ధి నివేదికలు గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి నాగేశ్వర శాస్త్రి, టిఓటి ఎస్ ట్రైనర్ ఆఫ్ ట్రైన్ ఇస్ గా పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, శంకర్, జగదీష్, శివరంజని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని విజయవంతం చేద్దాం

### - గుమ్మనూరు నారాయణ

#### జయంతి వేడుకలకు లక్ష రూపాయలు అందించిన గుమ్మనూరు నారాయణ



**గుత్తి, మేజర్ న్యూస్ :** పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ నేల 17న జరిగే వాల్మీకి జయంతిని విజయవంతం చేద్దామని గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పిలుపునిచ్చారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయిన సోదరుడు గుమ్మనూరు నారాయణ అద్యక్షతన బుధవారం ఆర్ అండ్ భి అతిథి గృహంలో వాల్మీకి కమిటీ వాల్మీకి పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాల్మీకి జయంతిని వాల్మీకి కలస్తులు పెద్ద చిన్న అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సమిష్టి గా కలసి వాల్మీకి జయంతిని వైభవంగా జరిపించాలని అయిన తెలిపారు. పట్టణ గ్రామీణా ప్రాంతాల్లో ఉన్న వాల్మీకులు గ్రూపులుగా ఎర్పాడి ప్రతి వాల్మీకి గడపగడపకు వేల్లి వాల్మీకి జయంతి గురించి వివరించి అందరూ పాల్గోనే విధంగా చేసే బాధ్యత తీసుకోవాలన్నారు.

**లక్ష రూపాయల అందచేత :** గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు ఈ నేల 17న జరగే వాల్మీకి జయంతి వేడకలకు రూ.లక్ష రూపాయలను గుమ్మనూరు నారాయణ అందచేశారు వాల్మీకి జయంతి పండుగను తలపించేలా కనులపండంగగా చేయాలన్నారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుణే రామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని, ఎంపీ అంబికా

### కల్యాణమంటపం పూర్తికి నిధులు మంజూరు చేయిస్తాం - ఎంపీ, ఎమ్మెల్యే



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శెట్టూరు మండలం యాట కల్లు గ్రామంలోని అత్యంత విశిష్టత కలిగిన శ్రీ కుణే రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దర్శనం అనంతరం ఏడు శౌరీల అన్నదమ్ములు ఎమ్మెల్యే, ఎంపీలను ఘనంగా సత్కరించారు. అక్కడే నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మంటపాన్ని పరిశీలించి పూర్తి అయ్యేందుకు అవసరమైన నిధులను ఎంపీ లాడ్స్ నుంచి మంజూరు చేయించి మండలంలోనే తలమానికంగా వాల్మీకి కల్యాణమంటపం పూర్తయ్యేలా చూస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హామీ ఇచ్చారు. **వరద బాధితులకు విరాళం అందజేసిన గ్రామస్తుడు :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం యాటకల్లు గ్రామానికి చెందిన గొల్ల కాడప్ప దంపతులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలకు రూ.10వేలు నగదును అందజేశారు.

## గ్రామపంచాయతీ పరిపాలనపై... గౌరవ సభ్యులు అవగాహన పెంచుకోవాలి

### ఉరవకొండ ఎంపీడీవో బివి రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉపసర్పంచులు, పంచాయతీ గౌరవ సభ్యులు గ్రామ పంచాయితీ పరిపాలన పై అవగాహన పెంచుకోవాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో మండలంలోని ఉప సర్పంచ్, పంచాయితీ గౌరవ సభ్యులకు పంచాయతీ పరిపాలన పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ మొదటి రోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉప సర్పంచులు, పంచాయతీ గౌరవ సభ్యులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు వశీకేరి మహేష్, రమణ కుమార్ పంచాయతీ పరిపాలన నిర్వహణ పట్ల వారికి అవగాహన కల్పించారు. పంచాయితీ ఆదాయాన్ని ఏ విధంగా మెరుగుపరుచు కోవాలని, వాటితో పంచాయితీ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలో వారికి దిశా నిర్దేశం చేశారు. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు, ప్రజలకు రక్షిత తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ నిర్మూలన పట్ల అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి శంకర్, లత్తవరం సచివాలయ కార్యదర్శి ఆశీర్ బాబు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ అహ్మద్, మండల వ్యాప్తంగా ఉపసర్పంచులు, పంచాయతీ గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాలలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని స్థానిక సుభాష్ రోడ్డులో అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగం గా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం లో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రోళ్ల భాస్కర్ ,వీరమహిళలు,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఆవరణలో సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు..

## – ముఖ్య అతిథిగా శాశ్వత లోక్ అదాలత్ జడ్జి శ్రీనివాసరావు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం శ్రీకృష్ణదేవరాయ భవన్ ప్రాంగణం అర్బన్ బ్యాంక్ వద్ద దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు మహా సరస్వతి దేవి రూపంలో సాక్షాత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా శాశ్వత లోక్ అదాలత్ జడ్జి శ్రీనివాసరావు హాజరై అమ్మవారిని దర్శించు కున్నారు. బ్యాంకు పాలకవర్గ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదా ను అందజేశారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ లు వెంకటాద్రి, గోల్డ్ భాష, పాలకవర్గ సభ్యులు రోళ్ళ భాస్కర్, సుంకర రమేష్ మాగిశెట్టి చంద్రశేఖర్, కృష్ణ కుమార్, బావి గడ్డి రమణయ్య బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపి సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

## – నార్పలలో బిజెపి సభ్యత్వ నమోదు చేయించుకున్న బిహార్ యువకులు



నార్పల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని నార్పల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ ఆధ్వర్యంలో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా కుందూ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర వాసులు దాదాపు 20 మంది యువకులు నార్పల మండలంలో బిజేపి సభ్యత్వం తీసుకోవడం సంతోషకరమని తెలియ జేశారు. వారంతా ప్రధాని నరేంద్ర మోడీ మీద అభిమానంతో సభ్యత్వం తీసుకున్నట్లు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలియ జేశారు.18 వేలకు పైగా గిరిజన గ్రామాలకు విద్యుత్ అందించా రన్నారు. 25 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు మహిళలకు అందిం చారని తెలియజేశారు. త్రిబుల్ తలాక్ ని రద్దు చేయడం, పౌరసత్వ హక్కును ప్రవేశ పెట్టడం, కాశ్మీర్లో మన రాజ్యాంగాన్ని అమలు చేయడం గొప్ప విషయమని తెలిపారు.దేశం మరింత అభివృద్ధి కావాలంటే ప్రతి ఓక్కరు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల ఉపాధ్యక్షుడు రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య, బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీల ఏర్పాటు..

## – ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తమవంతు కృషి చేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజు తెలిపారు. బుధవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో పోరాట సమితి కమిటీల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ, తాలూకా కమిటీలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాయంపల్లి వెంకటేష్, పార్లమెంటు డివిజన్ అధ్యక్షులుగా ఎం. రామాంజనేయులు ఎంపికైనట్లు వెల్లడించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా బి. మారెన్న, పోరాట సమితి యువజన అధ్యక్షులుగా గుజ్జుల ఎర్రి స్వామి, తాలూకా ఉపాధ్యక్షులుగా రాయంపల్లి శివను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు కు కొత్తగా ఎంపికైన పోరాట సమితి ప్రతినిధులు ధన్యవాదములు తెలిపారు. ప్రస్తుతం మాదిగలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు, దౌర్జన్యాలను నిర్మూలించడమే లక్ష్యంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పనిచేస్తామని కొత్తగా ఎంపికైన కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# టిటిడి కళ్యాణ మండపాలను నిర్మించాలని ఎమ్మెల్యే శ్రావణికి వినతి



నార్పల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాలలో టిటిడి ఆధ్వర్యంలో కళ్యాణ మండపాలను నిర్మించాలని కోరుతూ బిజేపి ఆధ్వర్యంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందించినట్లు బిజేపి నియోజకవర్గ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం వెంకటేశ్వర స్వామి గుడి, నార్పల మండల కేంద్రంలోని తిక్కయ్య స్వామి గుడి అభివృద్ధి చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రాన్ని మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య, నార్పల మండల అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జంగం అయ్యాప్ప, పుట్లూరు మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, నరసింహారెడ్డి తదితరు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల పోషణ, సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి

**అనంతపురం మేజర్ న్యూస్:** వయోవృద్ధుల పోషణ, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. ఆదేశించారు. అనంత పురం కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం విభిన్న ప్రతిభావంతుల, హిజ్ర , వయోవృ ద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురం ఆధ్వర్యంలో తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007 ఆంధ్ర ప్రదేశ్ తల్లిదండ్రుల, వయౌవృద్ధుల పోషణ సంరక్షణ నియమావళి - 2011 పోస్టర్, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. పోషణ , నిర్వహణ కొరకు రెవెన్యూ డివిజినల్ అధికారి/ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ట్రిబునల్ నిర్వహణ చేయాలని, కలెక్టర్ జిల్లా



మెజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో అప్పిలేట్ ట్రిబునల్ నిర్వహణ చేయాలని, వృద్ధాశ్రమాల ఏర్పాటు- పర్యవేక్షణ- నియంత్రణ ఉండాలన్నారు. సీనియర్ పౌరులకు మెరుగైన వైద్య సదుపాయం ఏర్పాటు చేయడం చేయాలని, వృద్ధుల జీవనాన్ని, ఆస్తులను సంరక్షించే సముచిత యంత్రాంగాన్ని సంస్థాగతం చేయాలన్నారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ , సంక్షేమం కొరకు సముచిత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, వృద్ధులు దేశానికి మూలస్తంభాలు... వారిని గౌరవిద్దాం మరియు సేవ చేద్దామన్నారు. ఈ కరపత్రమును జిల్లాలోని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కరపత్రాలలోని సారాంశాన్ని వయోవృద్ధులకు వెల్ఫేర్ అసిస్టెంట్లు ద్వారా తెలియజేసే విధంగా చూడాలని అన్నారు. అలాగే వయోవృద్ధుల సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబరు 14567 , జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ 08554-2323380 ద్వారా వయోవృద్ధుల సమస్యలను తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.